Follow: @ANNTELUGU
08-11-2025
మహా పత్రిక
ANN తెలుగు
శనివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 320 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM






మహా పత్రిక
శనివారం, హైదరాబాద్
08-11-2025

WWW.MAHAADAILY.COM

మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు గౌ.శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి

## శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి

జన్మదిన శుభాకాంక్షలు

తెలంగాణ పునర్నిర్మాణంలో దశ దిశ మార్గదానికి అహర్నిశలు పరితపిస్తున్న
నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆశా జ్యోతి
మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి
స్ఫూర్తి తో కల్వకుర్తి నియోజకవర్గం లో విద్య వైద్యం ఉపాధి రంగాలలో
మెరుగైన జీవన ప్రమాణాలు అందుకునేందుకు ఐక్యత ఫౌండేషన్
అన్ని వేళల్లో అండగా ఉంటుందని భరోసా ఇస్తున్నాం

# ఐక్యత ఫౌండేషన్ - కల్వకుర్తి నియోజకవర్గం

## సుంకిరెడ్డి – ఐక్యత విద్యా భరోసా

- సాంఘీక సంక్షేమ హాస్టళ్లలో రక్షిత త్రాగునీటికి మినరల్ వాటర్ ప్లాంట్ ల ఏర్పాటు
- గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలలకు సొంత నిధులతో మరమ్మతులు
- బెంచీలు,కుర్చీలు మరియు క్రీడా సామగ్రి పంపిణీ
- సొంత నిధులతో విద్యా వాలంటీర్ల నియామకం
- విద్యార్థులకు లాప్టాప్ ల పంపిణీ
- 5వేల మంది పదో తరగతి విద్యార్థులకి స్కాన్ అండ్ లెర్న్ పాఠ్య పుస్తకాల పంపిణీ
- ఉన్నత విద్యకోసం విదేశాలకు వెళ్లే నిరుపేద విద్యార్థులు ఆర్థిక సహాయం

## సుంకిరెడ్డి – ఐక్యత ఆరోగ్య భరోసా

- ఉచిత అంబులెన్స్ సేవలు - ఇప్పటివరకు 7460 మందికి లబ్ధి
- గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులో మండలాల వారిగా ఉచిత కంటి వైద్య శిబిరాల ఏర్పాటు..
- ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా 13 వేల మందికి పైగా ఉచిత కంటి పరీక్షల నిర్వహణ
- 8256 మందికి ఉచితంగా కంటి అద్దాల పంపిణీ..
- 426 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు

## సుంకిరెడ్డి – ఐక్యత ఉపాధి భరోసా

- ప్రతి మండలంలో ప్రజలకు అందుబాటులో ఐక్యత కార్యాలయాలు
- 2023 స్కిల్ సెన్సెస్
- నిరుపేద నిరుద్యోగ యువత కోసమై భోజన వసతితో కూడిన ఉచిత కోచింగ్
- నియోజక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకై ప్రతి సంవత్సరం మార్చి 25 న మెగా జాబ్ మేళా
- మహిళ జాబ్ మేళా ల ద్వారా 200 మందికి పైగా మహిళలకు ఉద్యోగాలు
- ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలు
- నిరుద్యోగుల ఆలోచనలు పంచుకునేందుకు ప్రతి మండలంలో నిరుద్యోగవాణి ఐక్యత భరోసా కార్యక్రమాలు
- పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న 1400 మందికి పైగా అభ్యర్థులకు షూస్,ట్రాక్స్ పంపిణీ
- స్వయం ఉపాధి కోసం నిరుపేద యువతకు ఆర్థిక సహకారం

## సుంకిరెడ్డి – ఐక్యత గ్రామీణ అభివృద్ధి

- ప్రతి పల్లెలో పేద ప్రజల సంక్షేమానికి సాయం
- పేదరికంతో గుడిసెల్లో గడుపుతున్న నిరుపేదలకు పూర్తి ఇంటి నిర్మాణాలు,
- ఆర్థిక సమస్యలతో మధ్యలో ఆగిన ఇంటి నిర్మాణాలకు ఆర్థిక సహాయం
- పేదింటి ఆడబిడ్డల పెళ్ళిళ్ళకి ఆర్థిక తోడ్పాటు
- ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మద్దతు
- 160 కి పైగా దేవాలయాల నిర్మాణాలకు,అభివృద్ధికి విరాళాల అందజేత..
- 50 పైగా గ్రామాల్లో, తండాల్లో సొంత నిధులతో తాగునీటి సదుపాయాలు,మినరల్ వాటర్ ప్లాంట్ ల ఏర్పాటు
- గ్రామాల అభివృద్ధిలో బాగంగా సిమెంట్ రోడ్ల నిర్మాణాలు
- ట్రాన్స్ఫార్మర్ లు లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు ఆర్థిక సహాయాలు
- 150 కి పైగా గ్రామాల్లో క్రీడ పోటీల నిర్వహణ, 600 పైగా క్రీడా సామాగ్రి అందజేత
- గ్రామీణ ప్రాంతాల్లో అంతరించి పోతున్న ప్రాచీన కళలకు జీవం పోస్తూ ఆర్థిక ప్రోత్సాహకాలు



## మీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్..,టాస్క్ సి. ఓ. ఓ.., కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు.

ANN తెలుగు
Follow: @ANNTELUGU
08-11-2025
# మహా పత్రిక
శనివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 320 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




# సంక్షేమం.. ప్రగతి మంత్రం
## ఇదే సీఎం రేవంత్ రెండేళ్ళ పాలనా తీరు

తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రెండేళ్ళలో తన మార్క్ ప్రదర్శించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించిన రంగాలపై ప్రత్యేకఫోకస్ పెట్టారు. విద్, ఉపాధి వంటి రంగాలను పట్టించుకున్నారు. అలసత్వంపై కొరడా పట్టుకున్నారు. హైడ్రాతో అక్రమార్కుల వెన్నులో వణుకుపుట్టించారు. ఈగల్ తో భయం కలిగించారు. గద్దర్ సినిమా అవార్డులతో కోల్పోయిన సంప్రదాయాలను తెలంగాణ రాష్ట్రంలో తిరిగి తీసుకొచ్చారు. తెలంగాణ గీతాన్ని ఆమోదించారు. తెలంగాణ తల్లికి కొత్త రూపమిచ్చారు. ఉచిత బస్సు ప్రయాణంతో ట్రెండ్ సెట్టర్ అయ్యారు.

వివరాలు 4లో

**టాప్ న్యూస్**

## గోపీనాథ్ మరణంపై అనుమానాలున్నాయి

- సమగ్ర విచారణ జరపాలి
- కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్



05

## తొలిదశలో బీహార్ లెక్క తేలిపోయిందా?

- ప్రభుత్వ మార్పుకు సంకేతమా?



05

## సానుభూతి ఓట్ల కోసం కేటీఆర్ పాకులాట

- గోపీనాథ్ మృతిపై తల్లి ప్రశ్నలకు సమాధానం చెప్పాలి
- రెవెన్యూ, హౌసింగ్, సమాచారశాఖ మంత్రి పొంగులేటి



05




## వందేమాతరం అన్ని తరాలకు స్ఫూర్తి మంత్రం

- జాతీయ గీతం దేశ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది
- స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ దేశ స్వరంగా మారింది
- వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలను ప్రారంభించిన ప్రధాని
- స్మారక నాణెం, పోస్టల్ స్టాంపును ఆవిష్కరించిన మోదీ

వివరాలు 5లో

## బనకచర్లపై వెనక్కుతగ్గిన ఏపీ
### ఫలించిన తెలంగాణ ప్రభుత్వ ఒత్తిడి

వివరాలు 5లో

# తిరుగులేని జన నాయకుడు
## ట్రెండ్ సెట్టర్ సీఎం రేవంత్ రెడ్డి

(కంది రామచంద్రారెడ్డి)

తెలంగాణ రాజకీయాల్లో ధైర్యానికి, పోరాటానికి, పట్టుదలకు ప్రతీకగా నిలిచిన పేరు — రేవంత్ రెడ్డి. ఆయన కథే ధైర్యం. ఆయన గమ్యం తెలంగాణ అభివృద్ధి. అతడే – రేవంత్ రెడ్డి. దెబ్బలు తిన్నా వెనక్కి తగ్గని, విపత్కర పరిస్థితుల్లోనూ తలెత్తి నిలిచిన ధీరుడు. ఓడినా ఒగ్గని నాయకుడు, పడిపోయినా మళ్లీ లేచిన యోధుడు. రైతు కుటుంబం నుంచి ఎదిగి రాష్ట్ర పాలన వరకు చేరిన ఆయన ప్రయాణం — ఒక స్ఫూర్తిదాయక గాథ. పదవుల కోసం కాదు, ప్రజల కోసం చేసిన పోరాటమే రేవంత్ రెడ్డి విజయం. పార్టీ సంక్షోభంలో ఉన్న సమయంలో.. శుష్కించి జలధార కోసం ఎదురుచూసిన తరుణంలో కాంగ్రెస్‌కు జీవం పోసి, అధికారంలోకి తెచ్చిన తుఫాన్.. సునామీ రేవంత్. రాజకీయాల్లో ఉప్పెన లాంటి ఉనికి, ప్రజల హృదయాల్లో చిరస్మరణీయమైన స్థానం — అదే రేవంత్ రెడ్డి ప్రత్యేకం. తిరుగులేని జననాయకుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండేళ్ళు పూర్తిచేసుకుంటున్న రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక కథనం.

వివరాలు 4లో





# హైదరాబాద్ అభివృద్ధిని బ్యాడ్ బ్రదర్స్ అడ్డుకుంటున్నారు
## కిషన్ రెడ్డి, కేటీఆర్ లపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీని అడ్డుకుంటున్నారని ఆగ్రహం

ఫ్లైఓవర్లు, ఎలివేటెడ్ కారిడార్లకు అడ్డంకులు సృష్టిస్తున్నారు

హైదరాబాద్ అభివృద్ధికి గతంలో పీజేఆర్ శశిధర్ రెడ్డిలు కొట్లాడి పేరు తెచ్చుకున్నారు

పదేళ్ళ కేసీఆర్ పాలనలో అప్పులు తప్ప అభివృద్ధి జరగలేదు

ఆదిలాబాద్, వరంగల్ ఎయిర్ పోర్టులకు అనుమతులు తెచ్చాం

మరో రెండింటి కోసం ప్రయత్నిస్తున్నాం.. మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి

07



మహా పత్రిక
తెలుగు
శనివారం, హైదరాబాద్
08-11-2025 | 04
WWW.MAHAADAILY.COM

మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు గౌ.శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు



CM BIRTH DAY SPECIAL

# తిరుగులేని జన నాయకుడు

## ట్రెండ్ సెట్టర్ సీఎం రేవంత్ రెడ్డి



(కంది రామచంద్రారెడ్డి)

తెలంగాణ రాజకీయాల్లో ధైర్యానికి, పోరాటానికి, పట్టుదలకు ప్రతీకగా నిలిచిన పేరు — రేవంత్ రెడ్డి. ఆయన కథే ధైర్యం. ఆయన గమ్యం తెలంగాణ అభివృద్ధి. అతడే – రేవంత్ రెడ్డి. దెబ్బలు తిన్నా వెనక్కి తగ్గని, విపత్కర పరిస్థితుల్లోనూ తలెత్తి నిలిచిన ధీరుడు. ఓడినా ఒగ్గని నాయకుడు, పడిపోయినా మళ్లీ లేచిన యోధుడు. రైతు కుటుంబం నుంచి ఎదిగి రాష్ట్ర పాలన వరకు చేరిన ఆయన ప్రయాణం — ఒక స్ఫూర్తిదాయక గాథ. పదవుల కోసం కాదు, ప్రజల కోసం చేసిన పోరాటమే రేవంత్ రెడ్డి విజయం. పార్టీ సంక్షోభంలో ఉన్న సమయంలో.. శుష్కించి జలధార కోసం ఎదురుచూసిన తరుణంలో కాంగ్రెస్‌కు జీవం పోసి, అధికారంలోకి తెచ్చిన తుఫాన్.. సునామీ రేవంత్. రాజకీయాల్లో ఉప్పెన లాంటి ఉనికి, ప్రజల హృదయాల్లో చిరస్మరణీయమైన స్థానం — అదే రేవంత్ రెడ్డి ప్రత్యేకం. తిరుగులేని జననాయకుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండేళ్ళు పూర్తిచేసుకుంటున్న రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక కథనం.

### తగ్గేదెలే...

ఆయన బెదిరింపులకు లొంగలేదు. కేసులకు అదరలేదు. వేధింపులు పట్టించుకోలేదు. ఒకటే లక్ష్యం. కేసీఆర్ ను గద్దెదింపడం.. కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావడం. తనను పాతాళానికి పంపాలని చూసినవాళ్లను అధోపాతాళానికి పంపారు రేవంత్‌రెడ్డి. తొక్కాలని చూస్తే తొక్కించుకునే రకం కాదు రేవంత్.. తొక్క తీస్తా అనే రకం.. అదే రేవంత్‌రెడ్డి మొదటి గెలుపు సూత్రం. చుట్టూ ప్రతికూలతలున్నా.. ఉప్పెనలు, తుపానులు ముంచెత్తినా.. సునామీలు పోటెత్తినా వాటన్నిటిని తప్పించుకుని ఆకాశమంత ఎత్తుకు ఎగరగల నేత రేవంత్. తెలంగాణ ఎన్నికల్లో రాజకీయ దిగ్గజాల ఎత్తులను చిత్తు చేసి, కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత రేవంత్‌రెడ్డికే దక్కింది. అందుకే కాంగ్రెస్ చరిత్రలో ఎవరికీ లేని అవకాశాలు ఆయనకు దక్కాయి. ఆయన ఎపుడూ చెప్పే తొక్కాలనుకున్నవారిని.. తొక్కుకుంటూ కెరటలా ఎదిగిన స్ఫూర్తి.. జ్వలించే కీర్తి రేవంత్.

### పట్టుదలే ఆయన విజయం

ప్రతీ ఒక్కరికి జీవిత లక్ష్యం ఉంటుంది. కలలు ఉంటాయి.. అయితే సాధించాలన్న పట్టుదల, సంకల్పం మాత్రం కొద్ది మందిలోనే ఉంటుంది. 1969 నవంబరు 8న రేవంత్‌రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి దగ్గరలోని కొండారెడ్డిపల్లిలో అనుముల నర్సింహారెడ్డి, రామచంద్రమ్మ దంపతులకు జన్మించారు. రేవంత్‌రెడ్డిది సాధారణ రైతు కుటుంబం. ఏవీ కాలేజీలో డిగ్రీ చదువుతున్న సమయంలో ఏబీవీపీకి పనిచేశారు . డిగ్రీ తర్వాత కాంగ్రెస్ నేత జైపాల్‌రెడ్డి తమ్ముడి కుమార్తె గీతారెడ్డిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారంతో పాటు జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ డైరెక్టర్‌గా పని చేసిన రేవంత్ తర్వాత రాజకీయాల వైపు అడుగులు వేశారు. 2002లో టీఆర్ఎస్(బీఆర్ఎస్)లో చేరిన రేవంత్‌రెడ్డి ఆ తర్వాత కల్వకుర్తి టికెట్ ఆశించారు. అయితే టికెట్ దక్కలేదు.. అయినా ఆయన వెనక్కి తగ్గలేదు. తానెంటో నిరూపించుకోవాలనుకున్నారు. ముందు జడ్పీటీసీ సభ్యుడిగా గెలవాలని నిర్ణయించుకున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాలని డిసైడ్ అయిన రేవంత్ కాంగ్రెస్ మినహా ఇతర పార్టీల మద్దతు కూడగట్టారు. నాడు కాంగ్రెస్ అధికారంలో ఉంది. వైఎస్ గాలి రాష్ట్రవ్యాప్తంగా వీస్తోంది. నాటి బలమైన కాంగ్రెస్ అభ్యర్థిని ఢీకొట్టి గెలవడం రేవంత్‌లోని పట్టుదలనకు నిదర్శనం. అక్కడ నుంచి మొదలైన అసలుసిసలైన రేవంత్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం ఒక్కో మెట్టు ఎక్కుతూ.. మధ్యలో కిందపడుతూ, పైకి లేస్తూ కుంభస్థలం కొట్టేవరకు చేరింది. అందరి మనసులను కొల్లగొట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యేవరకు సాగింది.



### టార్గెట్ చేసి కేసులు పెట్టినా..

2009లో తొలిసారి కొడంగల్ నుంచి పోటి చేసి ఎమ్మెల్యేగా గెలిచిన రేవంత్ అసెంబ్లీలో అడుగుపెట్టారు. రాష్ట్ర విభజన తర్వాత జరిగిన తొలి 2014 అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలిచారు. అయితే ఆ తర్వాత రేవంత్‌ను కేసులు చుట్టుముట్టాయి. 2015లో ఓటుకు నోటు కేసులో రేవంత్ అరెస్ట్ అవడం తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపింది. ఎక్కడ చూసినా ఈ కేసు గురించే చర్చ జరిగింది. రేవంత్ ఇలా చేయడం వెనుక నాటి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నారన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టించింది. టీడీపీ వర్సెస్ టీఆర్ఎస్ యుద్ధంలా మారిన నాటి ఘటనలో రేవంత్ జైలుకు వెళ్లారు. తన ఒక్కగానొక్క కూతురి పెళ్లి సమయంలో ఇలా జరగడం ఆయన్ను ఎంతగానో బాధపెట్టింది. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత 2017లో కాంగ్రెస్‌లో చేరారు . అప్పటికి కాంగ్రెస్ పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. తొలి విడుత పాలనలో కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజలకు దగ్గరయ్యారు. ముందస్తుగా వెళ్లాలని నిర్ణయించుకున్నారు. 2019లో జరగాల్సిన ఎన్నికలు.. 2018 డిసెంబర్‌లోనే జరిగాయి. కేసీఆర్‌పై నేరుగా విమర్శల బాణాలు ఎక్కుపెట్టడంలో అప్పటికీ అందరికంటే ముందున్న రేవంత్‌ను ఓడించేందుకు టీఆర్ఎస్ కొడంగల్‌పై ఎక్కువగా ఫోకస్ చేసి పట్టుబట్టి రేవంత్ ను ఓడించింది. అయితే ఒక్క ఓటమికి కుంగిపోలేదు.. బాధపడలేదు.. ఎందుకు ఓడిపోయానోనని లెక్క లేసుకోలేదు.. తర్వాత ఏం చేయాలన్నదే ఆలోచించాడు. తనను కిందపడేసి నవ్వుతున్న ప్రత్యర్థులను చూసి నవ్వుకుంటూ పైకి లేచాడు. 2019 లోక్ సభ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నుంచి ఎంపీగా పోటి చేసి సంచలన విజయం సాధించాడు. పార్లమెంట్‌లో అడుగుపెట్టాడు. తెలంగాణ కాంగ్రెస్‌ను ముందుండి నడిపించాడు.

### ఏదో ఒకరోజు సీఎం అవుతా..

జడ్పీటీసీ సభ్యునిగా గెలిచిన తర్వాత ఏడాదికి అంటే 2007లో స్థానిక సంస్థల కోటాలో మహబూబ్‌నగర్ శాసనమండలి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. ఎమ్మెల్సీగా శాసనమండలిలో అడుగుపెట్టారు. 2008లో నాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీలో చేరారు. కాంగ్రెస్ వేవ్ బలంగా ఉన్న సమయంలోనూ ప్రతిపక్ష పార్టీలో సాధారణ లీడర్‌గా అడుగుపెట్టిన రేవంత్ తన జీవిత లక్ష్యాలు ఎంత పెద్దవో, ఎలాంటివో నాడు ప్రొఫెసర్ నాగేశ్వర్‌కు చెప్పారు. తనతో పాటే ఎమ్మెల్సీగా, తన బెంచ్‌లో ఉన్న ప్రొఫెసర్ నాగేశ్వర్‌తో ఏదో ఒక రోజు తాను సీఎం అవుతానని ఆనాడే రేవంత్ చెప్పారంటే ఆయన విజన్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. టీడీపీ అంటే చంద్రబాబు, చంద్రబాబు అంటే టీడీపీ అని ప్రజలు భావించే రోజులవి. ఎన్టీఆర్ తర్వాత టీడీపీ అంటే ప్రజలు చంద్రబాబే అంటారు. అప్పటికి ఏపీ వీడిపోలేదు.. తెలంగాణ ఆవిర్భవించలేదు.. అయినా రేవంత్ 'నేను ఏదో ఒక రోజు సీఎం అవుతా' అని చెప్పడం ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను సైతం ఆశ్చర్యపరిచింది. ఈ విషయాన్ని ఆయనే అనేక సందర్భాల్లో చెప్పారు.

### రేవంత్ అంటే క్రేజ్

రేవంత్ అంటే రాజకీయ సమ్మోహనాస్త్రం. రేవంత్ ప్రసంగానికి తెలంగాణలో ఫ్యాన్ బేస్ ఉంది. కేసీఆర్ కు తెలంగాణలో మాటకు మాట.. తిట్టుకు తిట్టు కౌంటర్ ఇచ్చే మొనగాడంటే ఒక్క రేవంత్ రెడ్డే అన్న మాట బలపడింది. రేవంత్ మాటలు, ప్రజలను ఇంప్రెస్ చేసే తీరు, ఆయన డైనమిజం, వర్కింగ్ మెకానిజం, ఆయన ధైర్యం, పోరాటం, పట్టుదల, సంకల్పం ఆయన్ను టీపీసీసీ ప్రెసిడెంట్‌ను చేసేలా చేశాయి. 2021లో రేవంత్‌కు టీపీసీసీ పగ్గాలు ఇవ్వడం సొంతపార్టీ నేతల్లోని కొందరికి ఏ మాత్రం నచ్చలేదు. ఆయన తిట్టేవాళ్ళు తిట్టినా, పొగిడేవాళ్ళు పొగిడినా పట్టించుకోకుండా.. ఓ దశలో మూడోస్థానానికి పడిపోయిన కాంగ్రెస్ ను పక్కా ప్లానింగ్ తో ఊపిరి బిగపట్టి దౌడుతీయించి విజయతీరం చేర్చాడు. అందరి అభిమానం చూరగొని, ప్రజల ఆకాంక్షలను గెలిచి సీఎం అయ్యాడు. జన నాయకుడిలా జేజేలు అందుకుంటున్నారు.

### సంక్షేమం.. ప్రగతిమంత్రం

#### ఇదే సీఎం రేవంత్ రెండేళ్ళ పాలనా తీరు

తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రెండేళ్ళలో తన మార్క్ ప్రదర్శించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించిన రంగాలపై ప్రత్యేకఫోకస్ పెట్టారు. విద్, ఉపాధి వంటి రంగాలను పట్టించుకున్నారు. అలసత్వంపై కొరడా పట్టుకున్నారు. హైడ్రాతో అక్రమార్కుల వెన్నులో వణుకుపుట్టించారు. ఈగల్ తో భయం కలిగించారు. గద్దర్ సినిమా అవార్డులతో కోల్పోయిన సంప్రదాయాలను తెలంగాణ రాష్ట్రంలో తిరిగి తీసుకొచ్చారు. తెలంగాణ గీతాన్ని ఆమోదించారు. తెలంగాణ తల్లికి కొత్త రూపమిచ్చారు. ఉచిత బస్సు ప్రయాణంతో ట్రెండ్ సెట్టర్ అయ్యారు.

**ఇవీ హైలెట్స్**

- 70వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలిచ్చి దేశంలో ఏ రాష్ట్రం ఏడాదిన్నర కాలంలో చేయని సాహసం చేశారు.
- ఉచిత బస్సుప్రయాణం విజయవంతంగా అమలుచేశారు.
- ఫ్రీకరెంట్ 200యూనిట్ల వరకు అమలుచేస్తూ పేద, మధ్యతరగతి వర్గాలకు ఊరటనిచ్చారు.
- 500రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకం అమలుచేస్తున్నారు
- సన్నబియ్యానికి రూ.500బోనస్ ఇస్తున్నారు. 9లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులిచ్చారు.
- సన్నబియ్యం పథకంతో సరికొత్త చరిత్ర సృష్టించారు.
- దాదాపు 2లక్షల కోట్ల ఐటీ పెట్టుబడులు సాధించారు
- వరంగల్, ఆదిలాబాద్ నూతన ఎయిర్ పోర్టులు సాధించారు.
- రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పథకం ప్రారంభించారు. ఒక్కో పాఠశాల నిర్మాణానికి రూ.200కోట్లు కేటాయిస్తున్నారు.
- రైతు రుణమాఫీ రూ.20వేల కోట్లకు పైగా చేసి రికార్డు నెలకొల్పారు. రైతుభరోసా ఎకరాకు రూ.12వేలు అమలుచేస్తున్నారు.

#### ఎన్నో ప్రణాళికలు

మూసీ పునరుజ్జీవ పథకంపై ఎంతో వర్క్ చేశారు. త్వరలోనే ఇది పట్టాలెక్కనుంది. ఫ్యూచర్ సిటీకి శ్రీకారం చుట్టారు. ట్రిపుల్ ఆర్ ను కొలిక్కి తెచ్చారు. హైదరాబాద్-అమరావతి మధ్య రోడ్ల సౌకర్యం పెంపొందిస్తున్నారు. హైదరాబాద్ - విజయవాడ హైవే ఆరులైన్లు కానుంది.

# వందేమాతరం అన్ని తరాలకు స్ఫూర్తి మంత్రం

- జాతీయ గీతం దేశ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది
- స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ దేశ స్వరంగా మారింది
- వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలను ప్రారంభించిన ప్రధాని
- స్మారక నాణెం, పోస్టల్ స్టాంపును ఆవిష్కరించిన మోదీ






**ఢిల్లీ, మహా:** భారత జాతీయ గీతం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఏడాది పాటు జరిగే ఉత్సవాలను ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన వందేమాతరం స్మారక నాణెం, పోస్టల్ స్టాంపును ఆవిష్కరించారు. ఈ గీతం దేశ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని, తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉందని ప్రధాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "నవంబర్ 7 ఒక చారిత్రకమైన రోజు. వందేమాతరం 150 ఏళ్ల మహోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ పవిత్ర సందర్భం కోట్లాది మంది భారతీయులలో కొత్త స్ఫూర్తిని, శక్తిని నింపుతుంది. వందేమాతరం అనేది కేవలం ఒక పదం కాదు, అది ఒక మంత్రం, ఒక శక్తి, ఒక కల, ఒక సంకల్పం. ఇది మనల్ని మన చరిత్రతో అనుసంధానిస్తుంది. మన ఆత్మవిశ్వాసాన్ని పెంచి, మనం సాధించలేని కల ఏదీ లేదని గుర్తుచేస్తుంది" అని తెలిపారు. వందేమాతరం అంటే ఓ పదం, ఓ మంత్రం, ఓ శక్తి, ఓ కళ, ఓ పట్టుదల అని ఆయన అన్నారు. భారతమాత పట్ల ఇది భక్తికి నిదర్శనమన్నారు. మన చరిత్రను చాటుతూ.. మనకు కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. అనుకున్నది సాధించలేనిది ఏమీ లేదని, భారతీయులు దేన్నైనా సాధించగలరని, జ్ఞానం..విజ్ఞానం.. సాంకేతిక నిండిన దేశాన్నినిర్మించాలన్నారు.

**గేయంలోని కొన్ని చరణాలను తొలగించారు**

భారత స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం ఈ దేశ స్వరంగా మారిందన్నారు. ప్రతి భారతీయుడి తమ మనోభావాలను ఆ గేయం ద్వార వ్యక్తపరిచారన్నారు. కానీ 1937లో దురదృష్టవశాత్తు, వందేమాతరం గేయంలోని కొన్ని చరణాలను తొలగించారని, వందేమాతర గీత విభజన దేశ విభజనకు బీజం వేసిందన్నారు. జాతి నిర్మాణం కోసం రూపొందించిన ఈ మహామంత్రం పట్ల ఎందుకు అన్యాయం జరిగిందో ఈ తరం యువత తెలుసుకోవాలన్నారు. ఇలాంటి విచ్ఛిన్నకర మైండ్ సెట్ దేశానికి ఇప్పటికీ సవాలే అన్నారు. అనంతరం కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సంగ్రామానికి స్ఫూర్తినిచ్చిన గీతాన్ని స్మరించుకోవడం గర్వంగా ఉందన్నారు. "ప్రాణత్యాగం చేసిన వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు చివరిగా పలికిన మాట వందేమాతరం అయి ఉంటుంది. వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడానికి భారతీయులందరినీ ఏకం చేయగల శక్తి వందేమాతరానికి ఉంది" అని ఆయన అన్నారు. పౌరులు తమ గళంతో వందేమాతరం పాడి పంపేందుకు ఒక డిజిటల్ పోర్టల్‌ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు.

# సానుభూతి ఓట్ల కోసం కేటీఆర్ పాకులాట

## గోపీనాధ్ మృతిపై తల్లి ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.. రెవెన్యూ, హౌసింగ్, సమాచారశాఖ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, మహా :** తెలంగాణ ప్రజలకు చెందిన కోట్లాది రూపాయిలను కొల్లగొట్టిన కేసీఆర్ కుటుంబం ఇప్పుడు జూబ్లీహిల్స్‌లో మాగంటి సునీత సెంటిమెంట్‌ను ప్రజలపై ప్రయోగించి పబ్బం గడుపుకోవడానికి ప్రయత్నిస్తోందని రాష్ట్ర రెవెన్యూ ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం బోరబండ డివిజన్ తో సహా వివిధ ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమయ్యారు. బోరబండలోని సాయిబాబానగర్, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వివిధ అసోసియేషన్ల సభ్యులు, పలువురు అర్చకులు మంత్రి పొంగులేటి సమక్షంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రెహ్మత్‌నగర్ కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కండువాలు కప్పి మంత్రి పొంగులేటి వారికి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, దివంగత మాగంటి గోపీనాధ్ విషయంలో కేటీఆర్ విలన్ అని సాక్షాత్తూ గోపీనాధ్ తల్లి ప్రకటించారని, గోపీనాధ్ మృతి ఓ మిస్టరీ అని ఆమె చెప్పడం చూస్తే కల్వకుంట్ల కుటుంబ వైఖరి అందరికీ అర్థమవుతుందన్నారు. గతంలో వేలాది మంది తెలంగాణ యువతను ఉద్యమానికి ఆహుతిచ్చిన కేసీఆర్ తర్వాతి కాలంలో ఎందరో ఉద్యమ నాయకులను పాతాళానికి తొక్కేశారని గుర్తు చేశారు. తాజాగా కవితను కూడా బయటకు పంపి కాళేశ్వరంలో వచ్చిన కమీషన్లలో వాటా ఇవ్వకుండా ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. కవిత, జాగృతి సంస్థ కార్యకర్తలు ఇప్పుడు బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో బుద్ధిచెబుతారన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. హీన రాజకీయ చరిత్ర కలిగిన కేసీఆర్ కుటుంబ రాజకీయాలకు మాగంటి గోపీనాధ్ కుటుంబం ఇప్పుడు రోడ్డున పడిందన్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ అధినేత చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు ఇక్కడి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు శాంతియుతంగా నిరసన తెలిపితే వారిని ఆ రాష్ట్రానికి వెళ్లిపోయి ధర్నాలు చేసుకోమన్న కేటీఆర్ ఇప్పుడు తెలుగుదేశం సానుభూతిపరుల ఓట్ల కోసం ప్రాకులాడుతున్నారని మంత్రి ఎద్దేవా చేశారు. మరోవైపు ప్రజలకు ముఖం చూపించలేక అసెంబ్లీకి రాని కేసీఆర్ ఇప్పుడు ఫాంహౌస్ దాటడం లేదన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పేదలకు నెలకు 23 వేల క్వింటాళ్ల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని దేశంలోనే ఇటువంటి పథకం ఒక్క తెలంగాణలోనే అమలు చేస్తుండగా ఈ బియ్యం పంపిణీని విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అవాకులు చవాకులు మాట్లాడుతున్నారన్నారు. సన్నబియ్యం పంపిణీ ఆపేస్తామంటూ కాంగ్రెస్ వారు ఎక్కడా ఎవరూ చెప్పకపోయినా కేవలం ఓట్ల రాజకీయంతో బీజేపీ కిషన్ రెడ్డి అలా మాట్లాడడం సరికాదన్నారు.

# తొలిదశలో బీహార్ లెక్క తేలిపోయిందా?

## ప్రభుత్వ మార్పుకు సంకేతమా?

**మహా:** గతంలో బీహార్ లో పోలింగ్ శాతాల ఆధారంగా అధికార పీఠంపై ఎవరు కూర్చోవాలన్నది ఓటర్లు తేల్చేసిన చరిత్ర ఉంది. లాలూ ప్రసాద్ యాదవ్, నితీష్ కుమార్ మధ్య గతంలో జరిగిన పోరులోనూ ఇలాగే పోలింగ్ శాతాలే విజేతల్ని నిర్ణయించాయి. అసెంబ్లీ ఎన్నికల్లో 60 శాతం పోలింగ్ దాటితే లాలూ ప్రసాద్ యాదవ్ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసేవారు. 60 శాతం కంటే లోపు పోలింగ్ జరిగినప్పుడల్లా నితీశ్ కుమార్ గెలిచి సీఎం అయ్యేవారు. దీంతో ఈ 60 శాతం పోలింగ్ కు ఇక్కడ ప్రత్యేకత ఏర్పడింది. బీహార్ తొలి దశ ఎన్నికల్లో 64.66 శాతం పోలింగ్ నమోదు కావడంతో విజయం తమదంటే తమదని ఎన్డీయేతో పాటు మహాకూటమి నేతలు కూడా చెప్పుకుంటున్నారు. గతం కంటే 5 శాతం పోలింగ్ పెరిగితే ప్రభుత్వం కచ్చితంగా మారింది. ఈసారి ఏకంగా గతంతో పోలిస్తే 8.5 శాతం ఎక్కువ పోలింగ్ నమోదైంది. 2020లో 56.1 శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈసారి 64.66 శాతం పోలింగ్ జరిగింది. దీంతో బీహార్ లో ప్రభుత్వ మార్పు తథ్యమన్న చర్చ జరుగుతోంది.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ బ్యాడ్ ఫ్యామిలీస్

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఫైర్



**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ బ్యాడ్ ఫ్యామిలీస్ అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈ రెండు ఫ్యామిలీస్ తెలంగాణకు పట్టిన శని అని విమర్శించారు. తాను మెట్రో విస్తరణను అడ్డుకుంటున్నానని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు.. ఎక్కడ అడ్డుకున్నానో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎల్ అండ్ టీతో రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఒప్పందమే చేసుకోలేదని అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా డీపీఆర్ సిద్ధం చేయలేదని విమర్శించారు. మరోవైపు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందే ఆర్ఆర్ఆర్ మంజూరు అయిందని అన్నారు. తానే స్వయంగా ప్రధాని మోడీని కలిసి ట్రిపులార్‌ను మంజూరు చేయించానని కిషన్ రెడ్డి చెప్పారు.




## సీఎం రేవంత్ పై చేవెళ్ళ నేత శ్రీనివాసయాదవ్ అభిమానం

### సీఎం బర్త్ డే సందర్భంగా భారీ ఫ్లెక్సీలు

**హైదరాబాద్, మహా: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా చేవెళ్ళ కాంగ్రెస్ నేత అలెగెపల్లి శ్రీనివాసయాదవ్ ఆధ్వర్యంలో సిటీ వ్యాప్తంగా భారీగా ఫ్లెక్సీలు, తోరణాలు కట్ట తన అభిమానం చాటుకున్నారు. హైదరాబాద్ సిటీలో చేవెళ్ళ కాంగ్రెస్ లీడర్ అలెగెపల్లి శ్రీనివాసయాదవ్ ఫ్లెక్సీలు, హోర్డింగ్ లు ప్రత్యేక ఆకర్షణగా మారాయి.**

# మా వద్ద అన్నీ ఆధారాలున్నాయి

## ఎన్నికల చోరీ ద్వారే మోదీ ప్రధాని అయ్యారు

- ఈ విషయాన్ని జెన్ జీ యువతకు వివరిస్తా
- 'హెచ్‌ఫైల్స్' మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ కామెంట్స్



**ఢిల్లీ, మహా:** నరేంద్ర మోదీ ఎన్నికల చోరీలతో ప్రధానమంత్రి పదవిలోకి వచ్చారంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ వ్యవస్థీకృతంగా ఎన్నికల చోరీలకు పాల్పడుతోందని, ఈ నిజాన్ని దేశ యువత (జెన్ జీ) ముందు ఆధారాలతో సహా ఉంచుతానని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన 'హెచ్‌ఫైల్స్' మీడియా సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ, "మా దగ్గర చాలా ఆధారాలున్నాయి. ఈ ప్రక్రియను మేం కొనసాగిస్తాం. నరేంద్ర మోదీ ఎన్నికలను ఎలా దొంగిలించి ప్రధాని అయ్యారో జెన్ జీ యువతకు స్పష్టంగా వివరిస్తాం. బీజేపీ ఎన్నికలను దొంగిలిస్తోంది. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు" అని తీవ్రంగా విమర్శించారు. నకిలీ ఓట్లు, ఓటర్ల జాబితాలో నకిలీ ఫొటోలు వంటి అంశాలపై తాను చేసిన ఆరోపణలకు ఎన్నికల సంఘం (ఈసీ) నుంచి ఎలాంటి స్పందన రాలేదని రాహుల్ అన్నారు.

**ఇప్పుడు బీహార్‌లోనూ అదే చేయబోతున్నారు..**

బీజేపీ ఈసీని వెనకేసుకొస్తోందని, కానీ తాము చేసిన ఆరోపణలను మాత్రం ఖండించడం లేదని ఆయన పేర్కొన్నారు. తాము చూపుతున్న ఆధారాలన్నీ ఈసీ నుంచి సేకరించినవే అని తెలిపారు. ఓటర్ల జాబితాలో బ్రెజిల్‌కు చెందిన లారిస్సా నెరీ అనే మహిళ ఫొటోను చేర్చడం ఒక చిన్న ఉదాహరణ మాత్రమేనని రాహుల్ అన్నారు. "అసలు సమస్య నరేంద్ర మోదీ, అమిత్ షా, ఎన్నికల సంఘం కలిసి రాజ్యాంగంపై దాడి చేస్తుండటం. ఒకే వ్యక్తి బహుళ ఓట్లు వేయడం, ఒకే బూత్‌లో ఒక మహిళకు 200 ఫొటోలు ఉండటం వంటివి జరుగుతున్నాయి. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, గుజరాత్‌లలో ఇది జరిగింది. ఇప్పుడు బీహార్‌లోనూ అదే చేయబోతున్నారు" అని రాహుల్ ఆరోపించారు. ఈ ఆరోపణల నేపథ్యంలో బ్రెజిల్ మహిళ లారిస్సా నెరీ కూడా ఒక వీడియో ద్వారా స్పందించారు. "భారత్‌లో ఎన్నికల కోసం ఎవరో నా పాత ఫొటోను వాడుకుంటున్నారు. అది నేను 1820 ఏళ్ల వయసులో ఉన్నప్పటి ఫొటో. నన్ను భారతీయురాలిగా చూపి ప్రజలను మోసం చేస్తున్నారు" అని ఆమె తన వీడియోలో పేర్కొన్నారు.



# బనకచర్లపై వెనక్కుతగ్గిన ఏపీ

## ఫలించిన తెలంగాణ ప్రభుత్వ ఒత్తిడి

**హైదరాబాద్, మహా:** బనకచర్లపై ఏపీ సర్కారు వెనక్కి తగ్గింది. పోలవరంబనకచర్ల లింక్ ప్రాజెక్టు నిర్మాణానికి డీపీఆర్ కోసం చేపట్టిన టెండర్ల ప్రక్రియను రద్దు చేస్తున్నట్లు ఏపీ ప్రకటించింది. హైదరాబాద్ లో జరిగిన పోలవరం అథారిటీ సమావేశంలో ఈ అంశాన్ని వెల్లడించింది. అంతర్రాష్ట్ర నదీజలాల ఒప్పందాలకు విరుద్ధంగా ఏపీ ఈ ప్రాజెక్టును చేపడుతోందని తెలంగాణ తొలినుంచి వ్యతిరేకిస్తూ వచ్చింది. దీనిపై కేంద్రానికి, సీడబ్ల్యూసీకి మంత్రి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. న్యాయపోరాటానికీ తెలంగాణ సర్కారు సిద్ధమైంది. దీంతో ఏపీ ఈ ప్రకటన చేసింది. ఫలితంగా పోలవరంబనకచర్ల ప్రాజెక్టు లేనట్టేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ సర్కారు ఒత్తిడి ఫలించడంతో ముఖ్యమంత్రి రేవంత్ , మంత్రి ఉత్తమ్ లను తెలంగాణ నేతలు అభినందించారు.

# గోపీనాథ్ మరణంపై అనుమానాలున్నాయి

## సమగ్ర విచారణ జరపాలి

### .. కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్

**హైదరాబాద్, మహా :** దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంపై ఆయన అనుచరులు, బీఆర్ఎస్ పార్టీ కేడర్‌లో అనుమానాలు ఉన్నాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇవాళ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేళ ఎన్నికల కమిషన్, పోలీసులు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కొమ్ముకాయడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణలో అధికార, ప్రధాన ప్రతిపక్షం కలిసి పని చేస్తున్నాయని.. కూడబలుక్కొని ఒకరినొకరు తిట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఓట్ల కోసం దిగజారి మాట్లాడుతున్నారని.. కాంగ్రెస్ అంటేనే ముస్లింలు అని చెబుతున్నారని బండి సంజయ్ ఆరోపించారు. దేశ జవాన్లను అవమానించేలా హేళన చేసేలా మాట్లాడారని దుయ్యబట్టారు. మాగంటి గోపీనాథ్ మరణం విషయంలో ఆయన తల్లిని మానసిక క్షోభకు గురి చేశారని తెలిపారు. కన్న కొడుకును కూడా కొడుకు గోపీనాథ్ ముఖం చూడనీయకుండా చేయడంపై అనేక అనుమానాలున్నాయని అన్నారు. తన కొడుకు మరణం ఒక మిస్టరీ అని స్వయానా గోపీనాథ్ తల్లే చెబుతుండటం గమనార్హమని తెలిపారు. గోపీనాథ్ మరణంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆయన కుటుంబ సభ్యులు, ఆసుపత్రి యాజమాన్యం స్టేట్‌మెంట్లను రికార్డు చేయాలన్నారు. తన తండ్రిని చూడటానికి రావొద్దంటూ బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి పువ్వాడ అజయ్ బెదిరించినట్లుగా గోపీనాథ్ కొడుకు ప్రద్యుమ్నా ఆరోపించారని గుర్తు చేశారు. అయినా సీఎం రేవంత్‌రెడ్డి గుండె మాత్రం కరగడం లేదన్నారు. ఎందుకంటే గోపీనాథ్ ఆస్తులపై సీఎం, ట్విట్టర్ టిల్లు మధ్య పంపకాల యవ్వారం ఉందని కామెంట్ చేశారు.

# డయాబెటిస్ ఉంటే అమెరికా వీసా కష్టమే

## డొనాల్డ్ ట్రంప్ మరో కొత్త రూల్



**ఇంటర్నెట్ డెస్క్, మహా:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కొత్త రూల్ తీసుకొచ్చారు. డయాబెటిస్, ఒబెసిటీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి వీసాలను తిరస్కరించాలనే కొత్త నిబంధనలను రూపొందించారు. ఈ మేరకు అమెరికా ఎంబసీలు, కాన్సులర్ కార్యాలయాలకు అగ్రరాజ్య విదేశాంగ శాఖ తాజాగా మార్గదర్శకాలు జారీ చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. సాధారణంగా అమెరికా వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారి ఆరోగ్య స్థితిని ఇమిగ్రేషన్ అధికారులు పరిశీలిస్తారు. టీబీ వంటి అంటు వ్యాధులు ఉన్నాయో లేదో స్క్రీనింగ్ చేస్తారు. ఈ నిబంధనలను తాజాగా సవరించారు. మరిన్ని వ్యాధులను ఈ జాబితాలో చేరుస్తూ మార్గదర్శకాలు రూపొందించారు. 'దరఖాస్తుదారుల ఆరోగ్యాన్ని కచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. హృద్రోగ సమస్యలు, శ్వాస సంబంధిత వ్యాధులు, క్యాన్సర్, డయాబెటిస్, జీవక్రియ, నాడీ సంబంధిత వ్యాధులు, మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడేవారిని సంరక్షించాలంటే లక్షల దాలర్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అందుకే వలసదారుల ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి వారు ప్రభుత్వ వనరులపై ఆధారపడుతారో లేదో గుర్తించాలి. ఒకవేళ అలాంటి వారైతే అమెరికాలోకి ప్రవేశాన్ని తిరస్కరించాలి' అని ఆ మార్గదర్శకాల్లో వెల్లడించారు.

# చర్చలు సఫలం

## నేటి నుంచి కాలేజీలు పునఃప్రారంభం

- 600 కోట్లు విడుదల చేస్తామన్న హామీతో బంద్ విరమణ
- మరో 300 కోట్లు కొద్ది రోజుల్లోనే క్లియర్ చేస్తాం: భట్టి విక్రమార్క
- ప్రైవేట్ కాలేజీల డిమాండ్లను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడి


300 కోట్లు కొద్ది రోజుల్లోనే క్లియర్..

**హైదరాబాద్, మహా:** రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల నిరవధిక బంద్ సమస్యకు పరిష్కారం లభించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలతో జరిగిన చర్చలు విజయవంతమయ్యాయి. ప్రైవేట్ కాలేజీల డిమాండ్లను ప్రభుత్వం దశలవారీగా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. దీంతో చర్చలు సానుకూలంగా ముగిశాయి. శుక్రవారం హైదరాబాద్‌లో ఈ అంశంపై ప్రైవేట్ కళాశాలల యాజమాన్యంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చర్చలు జరిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల పట్ల ప్రైవేట్ కాళాశాలల యాజమాన్యం సానుకూలంగా స్పందించింది. దీంతో నేటి నుంచి ప్రైవేట్ కళాశాలు తెరుచుకోనున్నాయి. నిరసన కార్యక్రమాలన్నీ రద్దు చేస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హైయ్యర్ ఇన్‌స్టిట్యూషన్స్ అధికారికంగా ప్రకటించింది.

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కళాశాల యాజమాన్యాలు బకాయిలకు సంబంధించి 1,500 కోట్లు అడిగారని, ఇప్పటికే 600 కోట్లు విడుదల చేశామని, మరో 600 కోట్లు వెంటనే విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. మరో 300 కోట్లు కొద్ది రోజుల్లోనే క్లియర్ చేస్తామని, ఫీజు రీయింబర్స్‌మెంట్ సంస్కరణలకు కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. యాజమాన్యాలకు కూడా ప్రాతినిధ్యం ఇస్తామన్నారు. ఈ కమిటీలో ఉన్నతాధికారులు, కళాశాల యాజమాన్య ప్రతినిధులు సభ్యులుగా ఉంటారన్నారు. ఐఏఎస్ అధికారిణి దేవసేన, సీఎంవో, డిప్యూటీ సీఎం కార్యాలయాలపై వ్యాఖ్యలు చేయలేదని పాతి సంఘం స్పష్టం చేసింది. తమ మాటలను మీడియా వక్రీకరించిందని పాతి అధ్యక్షుడు నిమ్మటూరి రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. వక్రీకరణలపై ఖండన ప్రకటనను ప్రభుత్వ ఉన్నతాధికారులకు పంపామని పాతి సంఘం వివరణ ఇచ్చింది. సమ్మె కారణంగా పరీక్షలు ఆగినందుకు చింతిస్తున్నాం. త్వరగా పరీక్షల నిర్వహణకు చర్యలు చేపడతాం. చర్చలు విజయవంతం కావడంతో నేటినుంచి లెక్చరర్ల ప్రదర్శన రద్దు చేశాం'' అని పాతి జనరల్ సెక్రటరీ రవికుమార్ వెల్లడించారు.

**ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు..**

రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు.. ఉన్నత విద్యను మరింతగా మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి సంబంధించి విధివిధానాలు, ట్రస్టు బ్యాంకు ద్వారా నిర్వహణ, నిధుల సేకరణకు అవసరమైన సిఫార్సులను చేయనుంది. సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి వైస్ చైర్మన్‌గా వ్యవహరించనున్న ఈ కమిటీలో విద్యాశాఖ, ఎస్సీ అభివృద్ధి, బీసీ సంక్షేమం, గిరిజన సంక్షేమం, మైనారిటీ సంక్షేమ శాఖల కార్యదర్శులు, ఉన్నత విద్యామండలి చైర్మన్‌తోపాటు ప్రొఫెసర్ కంచ ఐలయ్య, ప్రొఫెసర్ కోదండరాం, ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల సంఘాల సమాఖ్య (పాతి) నుంచి ముగ్గురు ప్రతినిధులు సభ్యులుగా ఉండనున్నారు.

# రహస్య అణు కార్యక్రమాలు పాకిస్థాన్‌కు అలవాటే...

## భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్



**ఢిల్లీ, మహా:** ప్రపంచంలో అణ్వాయుధాలను పరీక్షిస్తున్న దేశాల్లో పాకిస్థాన్ కూడా ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. ఆ వ్యాఖ్యలను నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపింది. రహస్యంగా, చట్టవిరుద్ధంగా అణు కార్యకలాపాలు కొనసాగించడంలో పాకిస్థాన్‌కు దశాబ్దాల చరిత్ర ఉందని స్పష్టం చేసింది. స్మగ్లింగ్, ఎగుమతి నియంత్రణ ఉల్లంఘనలు, రహస్య భాగస్వామ్యాలు దశాబ్దాలుగా పాకిస్థాన్‌కు అలవాటేనని, ఏకే ఖాన్ నెట్‌వర్క్ విస్తరణ చుట్టూ ఇది కేంద్రీకృతమైందని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ఈ అంశాలను అంతర్జాతీయ సమాజం దృష్టికి భారత్ ఎల్లప్పుడూ తీసుకెళ్తూనే ఉంటుందన్నారు. వచ్చే ఏడాది భారత్‌లో పర్యటిస్తానని ట్రంప్ చేసిన ప్రకటన గురించి అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. దీనిపై ప్రస్తుతానికి తమకు ఎటువంటి సమాచారం లేదన్నారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయని, ఆ జాబితాలో పాకిస్థాన్ ఉందని అమెరికా అధ్యక్షుడు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తున్నాయని, వాళ్లనెవ్వరూ ప్రశ్నించరని అన్నారు.

# విద్యార్థులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించిన జిల్లా కలెక్టర్

## గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ తనిఖీ.. వార్డెన్ కు షో కాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశం

**వరంగల్ మహా;** మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ దేశ జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం వర్ధన్నపేట ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని అధికారులు, విద్యార్థులతో కలిసి సామూహికంగా జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి ఉంటుందని ఆ గీతాన్ని ఆలపించడం గర్వంగా ఉందని అన్నారు. ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ దేశభక్తిని మనసులో నిలుపుకోవాలని సూచించారు. అలాగే ప్రతి రోజూ పాఠశాలలో వందేమాతరం గేయాన్ని ఆలపించడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత



భావాలు మరింత బలపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు ఈ గీతం ద్వారా దేశసేవను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం.. గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు, తరగతి గదుల తో పాటు వంటశాలలను, స్టోర్ రూమ్లను తనిఖీ చేయగా పురుగులు పట్టి కాలం చెల్లిన రవ్వ ఉండడంతో వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆమెకు వేంటనే షో కాజ్ నోటీసులు జారీ చేయాలని డిటీడీఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఆహార వంటకాలలో తాజా సరుకులను అందించాలని, హాస్టల్ పరిసరాలను శుభ్రతను పాటించాలని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. విద్యా ప్రమాణాలు మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి ఏమైనా సమస్యలు ఉంటే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలో రాసి వేయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా విద్యార్థులకు వేడి నీరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తదనంతరం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించి వైద్య సిబ్బందితో మాట్లాడి అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డిఎంహెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ప్రధానోపాధ్యులు రామ్ దాస్, వార్డెన్ యాకుబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావన నిండి ఉంది




జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా:** మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ "వందే మాతరం" జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు "వందే మాతరం" గీతాన్ని సామూహిక గానం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ కార్యాలయంలో, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, శ్రీనివాస్, డీఆర్ఓ సంగీతలతో కలసి ఉదయం 10.00 గంటల సమయంలో "వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని అన్నారు. వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందని అన్నారు. ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరు ఈ భావనను మనసులో నిలుపుకోవాలని సూచించారు. అలాగే ప్రతిరోజూ పాఠశాలలో వందేమాతరం గేయాన్ని ఆలపించడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత భావాలు మరింత బలపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి పౌరుడు, విద్యార్థులు ఈ గీతం ద్వారా దేశసేవా స్ఫూర్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఆవరణలోని కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బల్దియాలో వందేమాతరం గీతాన్ని ఆలపించిన మేయర్ కమీషనర్

**వరంగల్ మహా;** వందేమాతర గీతాన్ని రచించి 150 వార్షిక వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భం గా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, సమ్మయ్య ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈ రవి కుమార్, జే ఏ ఓ సరిత, సూపరిండెంట్ ఆనంద్, డిఈ లు, ఏఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్ పోర్టులో మహిళా క్రికెటర్ అరుంధతి రెడ్డికి ఘన స్వాగతం...

**రాజేంద్రనగర్, మహా :** ప్రపంచ కప్ లోప్రతిభచూపిన భారత మహిళ క్రికెటర్ అరుంధతి రెడ్డి ఢిల్లీ నుంచి గురువారం రాత్రి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్పోర్టులో మహిళా క్రికెటర్ అరుంధతి రెడ్డికి తల్లిదండ్రులు, స్నేహితులు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ శాలువాతో సత్కరించారు. శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుంచి అభిమానుల మధ్యలో నగరానికి బయలుదేరి వెళ్లారు. క్రికెటర్ అరుంధతి రెడ్డి మాట్లాడుతూ మా చిరకాల వాంఛ తీరింది. ఎంతో కటోర శ్రమ పట్టుదలతో భారత మహిళా జట్టు టీం సభ్యులతో కలిసి ప్రపంచకప్ గెలవడం గర్వించదగ్గ విషయం అన్నారు. అరుంధతి రెడ్డిని చూసి తల్లి దండ్రులుగా మేము ఎంతగానో గర్వ పడుతున్నామన్నారు. కూతురు అరుంధతి రెడ్డి మోడీతోమాట్లాడుతున్నప్పుడు నేను ఎంతో గర్వపడ్డాను. మహిళల ప్రపంచ కప్



గెలవడం వల్ల మహిళా క్రికెట్ మరింత ముందుకు వెళుతుందన్నారు. భవిష్యత్తులో క్రీడాకారులు పట్టుదలతో రాణించాలి.



## పోలీస్ కమిషనరేట్ లో వందేమాతరం గీతాన్ని ఆలపించిన పోలీసు సిబ్బంది

**హన్మకొండ మహా;** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వందే మాతరం జాతీయ గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగావరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అధికారులు సిబ్బంది వందే మాతరం గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమం అడిషనల్ డిసిపి లు రవి, రాయల ప్రభాకర్ రావు, శ్రీనివాస్ లతో పాటు ఏసీపీలు ఆర్.ఐలు, ఇన్స్ స్పెక్టర్లు, ఇతర పరిపాలన ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన డీసీఎం

## పలువురి ప్రయాణికులకు గాయాలు, ఆసుపత్రికి తరలింపు

**రాజేంద్రనగర్ మహా ;** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అరాంఘర్ చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం జాతీయ రహదారి ఆరాంఘర్ కూడలి వద్ద ఆర్టీసీ బస్సును అదుపు తప్పి డిసిఎం వ్యాన్ ఢీకొట్టింది. స్థానికుల తెలిపిన వివరాలు ప్రకారం... షాద్ నగర్ డిపోకు చెందిన టిఎస్07యుఎం0713 నంబరు గల బస్సు ప్రయాణీకులతో షాద్నగర్ నుంచి ఆరాంఘర్ కు వచ్చింది. ఆరాంఘర్ లో ఆగిన బస్సు ను ట్రాఫిక్ సిగ్నల్ పడడంతో డ్రైవర్ ముందుకు నడిపాడు. అదే సమయంలో వెనుక వైపు నుంచి వేగంగా దూసుకువచ్చిన కెఎ29సి2138 నంబరు గల డిసిఎం వాహనం వేగంతో అదుపు తప్పి ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ఆగి ఉన్న బస్సుకు పెద్ద ప్రమాదమే తప్పింది. ప్రమాదంలో ప్రయాణీకులు అరుపులు కేకలు



చేశారు. స్థానికులు ప్రయాణీకులను సురక్షితంగా కిందకు దింపారు. గాయపడిన పలువురు ప్రయాణికులను ఆస్పత్రికి తరలించారు. స్థానికులు పోలీసులకు సమాచారం చేరవేయడంతో రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**వరంగల్ మహా;** వరంగల్ తూర్పు లోని పలు వివాహాలకు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మొదట నియోజకవర్గంలోని మహాత్మా గాంధీ ఫంక్షన్ లో చింతపట్ల సదానందం కుమారుని వివాహంలో పాల్గొన్న అనంతరం ఖమ్మం రోడ్ లోని సత్యం గార్డెన్స్ లో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ కోరుకోప్పుల నరేందర్ కుమారుడి వివాహం తో పాటు ఉరుసుగుట్ట లోని ఆకుతోట కన్వెన్షన్ హాల్లో శంకేసి శ్రీనివాస మూర్తి కుమార్తె వివాహానికి అలాగే ములుగు రోడ్ లోని వజ్రా గార్డెన్స్ లో మన తెలంగాణ రిపోర్టర్ వెంకటేశ్వర్లు కుమారుని వివాహా మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఓ కళాశాల బస్సును వెనకాల నుంచి డీకొన్న మరో బస్సు

**మొయినాబాద్ మహా:** ఓ కళాశాల బస్సును మరో బస్సు వెనకాల నుంచి ఢీకొనడంతో వెనకాల బస్సులో ఉన్న విద్యార్థులకు, డ్రైవర్కు స్వల్పగాయాలయ్యాయి. ఈ ఘటన మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ చౌరస్తాలోని హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మున్సిపల్ పరిధిలోనే 'ఉన్న ఎన్కేపల్లి రెవెన్యూలో ఉన్న జేబీఐటీఈ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బస్సు శుక్రవారం సాయంత్రం కళాశాల అయిపోగానే విద్యార్థులను ఎక్కించుకొని నగరంవైపు వెళ్తుండగా హిమాయత్ నగర్ చౌరస్తాకు రాగానే ప్రమాదవశాత్తు ముందు వెళ్తున్న మరో బస్సును ఢీకొనడంతో బస్సు అద్దాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ముందు వెళ్తున్న బస్సు ఆపకుండానే వెళ్లిపోయింది. అయితే వెనకాల నుంచి డీకొన్న బస్సులో విద్యార్థులకు, డ్రైవర్కు స్వల్ప



గాయాలయ్యాయి. విద్యార్థులను వేరే బస్సు రప్పించి నగరంలోని వారి ఇంటికి పంపించారు. సాయంత్రం అయితే చాలు ఈ ప్రాంతం రద్దీగా ఉంటు ందని రోడ్డు దాటాలంటే భయపడాల్సిన పరిస్థితుల్లో బస్సులు తీవ్రమైన వేగంతో వెళ్తుంటాయని ప్రయాణికులు, స్థానికులు పేర్కొంటున్నారు. బారీ కేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.



# ఫిల్టర్ బెడ్ లో నీటి శుద్ధీకరణ సక్రమంగా జరగాలి

## మంచి నీటి నాణ్యతను పరిశీలించిన కమిషనర్

**హన్మకొండ మహా;** హన్మకొండలోని వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ ను జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ నీటి శుద్ధీకరణ ప్రక్రియ, ఫిల్టర్ బెడ్ నిర్వహణ, శుద్ధమైన నీటి సరఫరా వ్యవస్థలను పరిశీలించారు. అధికారులతో మాట్లాడి నీటి నాణ్యత, శుద్ధి సామర్థ్యం, పరికరాల పనితీరు వంటి అంశాలపై సమగ్ర సమాచారం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నీటి పరీక్ష నిర్వహించి నాణ్యతలు తగిన పరిమాణంలో ఉండడంపై కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఫిల్టర్ బెడ్ లోసమర్థవంతంగా సకాలంలోనిర్వహణ పనులు చేపట్టాలని, ప్రజలకు శుద్ధమైన తాగునీరు ను అందించడంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రవి కుమార్, డీఈ రాజ్ కుమార్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఆమనగల్లు, మహా:** ఆమనగల్లు,విఠాయిపల్లి, మంగళపల్లి, జంగారెడ్డిపల్లి, మూర్తుజపల్లి, చింతలపల్లి, కేంద్రంలో నేడు శనివారం విద్యుత్ కు స్వల్ప అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 33కేవి మరియు 11కేవి లైన్ లో ఎబి స్విచ్ ఏర్పాట్లు, మరమ్మత్తులు కారణంగా శనివారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు స్వల్ప అంతరాయం ఉంటుందని, ప్రజలు అంతరాయానికి సహకరించాలని కోరారు.






## వందేమాతరం గీతాన్ని ఆలపించిన జిల్లా కలెక్టర్, ఉద్యోగులు

**హన్మకొండ మహా;** బంకించంద్ర ఛటర్జీ దేశభక్తి గీతం వందేమాతరం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం వందేమాతరం గీతాలాపన చేశారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని దేశభక్తి గీతం వందేమాతరం గీతాన్ని ఆలపించారు. దేశ స్వాతంత్రోద్యమంలో దేశ వాసులందరికీ స్ఫూర్తిని నింపిన బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గీతం శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తిచేసుకుంది. కేంద్ర ప్రభుత్వం వందేమాతరం 150ఏళ్ల ఉత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించడంతో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లా కలెక్టర్ తో పాటు అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొని వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, సిపిఓ సత్య నారాయణరెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి మహమ్మద్ గౌస్ హైదర్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఫ్లైఓవర్ పై సీడ్స్ లారీ దగ్ధం

## తప్పిన పెను ప్రమాదం

**రాజేంద్రనగర్, మహా :** ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఓ సీడ్స్ లారీ దగ్ధమైన సంఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,, శుక్రవారం తెల్లవారుజామున సజ్జల సీడ్స్ బ్యాగులతో టిస్ 05 యు బి 4 3 8 9 లారీని మహమ్మద్ సద్దాం డ్రైవర్ మేడ్చల్ మల్కాజిగిరి నుండి కర్ణాటకకు తీసుకెళ్తుండగా మార్గం మధ్యలోనే శంషాబాద్ కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న ఫ్లఓర్ బ్రిడ్జి పైన ఒకసారిగా లారీ ఇంజన్ నుండి మంటలు వచ్చాయి. టు వీలర్ బైక్ అతను చెప్పడంతో వెంటనే లారీ ఆపి కిందికి దిగి ఫైర్ అధికారులకు చరవాణి ద్వారా తెలిపాడు. ఫైర్



ఇంజన్ అధికారులు వెంటనే మంటలను ఆర్పారు. మంటలు ఆర్పేసరికి ముందు సగభాగం పూర్తిగా కాలిపోయింది. లారీలో ఉండే సజ్జల సీడ్స్ 150 బ్యాగులు కాలీ బూడిదయ్యాయి. లారీ ముందు భాగం పూర్తిగా డామేజ్ అయ్యింది. ఆర్జీఐ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వందేమాతరం గీతాలాపన






**ఆమనగల్లు, మహా:** వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తైన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల అనుసారం ఆమనగల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కుసుమ మాధురి ఆధ్వర్యంలో ఎంఈఓ పాండు, విద్యార్థులు కలిసి వందేమాతర గీతాలాపన చేశారు. భారత స్వతంత్ర పోరాటంలో భారతీయులను ఏకతాటిపైకి తెచ్చిన ఈ గేయం గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. బంకించంద్ర ఛటర్జీ రాసిన వందేమాతరం చరిత్రను కూడ తెలిపారు. ఆమనగల్లు మున్సిపాలిటీలో వందే మాతరం ఆలాపన వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో వందేమాతర గీతాన్ని ఆలపించారు. దేశభక్తిని ప్రబోధించే విధంగా రచించిన ఈ వందేమాతరం గేయాన్ని మర్చిపోకుండా, స్ఫూర్తిని నింపే విధంగా ఉండడానికి దేశవ్యాప్తంగా వందేమాతర గేయాన్ని ఆలపిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో వందేమాతర గీతాన్ని ఆలపించారు. దేశభక్తిని ప్రబోధించే విధంగా రచించిన ఈ వందేమాతరం గేయాన్ని మర్చిపోకుండా, స్ఫూర్తిని నింపే విధంగా ఉండడానికి దేశవ్యాప్తంగా వందేమాతర గేయాన్ని ఆలపిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని జాతీయ ప్రధాన రహదారిపై శుక్రవారం బీజేపీ నాయకులు, జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి వందేమాతరం గేయాన్ని ఆలపించారు. గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా దేశమంతా ఉ.10 గంటలకు సామూహిక గేయాన్ని ఆలపించాలన్న పిలుపుమేరకు వందేమాతరాన్ని ఆలపించామని నేతలు పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ,మాజీ కౌన్సిలర్ జిల్లా కౌన్సిల్ నంబర్ చెక్కల లక్ష్మణ్, శ్రీకాంత్ సింగ్ పూర్వ ఏబీవీపీ నాయకుడు సిరి శ్రీశైలం, నరేందర్ రాథోడ్, జంగయ్య, లండం మల్లేష్, గోజే ఆనంద్, వరికుప్పల శ్రీనివాస్, టిల్లు యాదవ్, ఎర్రవోలు మహేష్, మహేష్, నాగిల్ల సందీప్, ఆనంద్, శ్రీను హిందూ, గోరటి భరత్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# పుస్తక పఠనంతో మనిషికి విజ్ఞానం

## హన్మకొండ ఏసీపీ నరసింహ రావు

**హన్మకొండ మహా;** పుస్తకాల పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం పొందడం సాధ్యం అవుతుందని హనుమకొండ ఏసీపీ పి.నరసింహ రావు అన్నారు. శుక్రవారం హనుమకొండ అశోక కాంప్లెక్స్ లో నవచేతన బుక్ హౌస్ లో ఘనంగా పుస్తక ప్రదర్శన ప్రారంభం అయింది. గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఏసీపీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనిషిని పరిపూర్ణ వ్యక్తిగా తీర్చి దిద్దే శక్తి పుస్తకాలకే ఉందన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రముఖ ప్రచురణ సంస్థలకు చెందిన అనేక రకాల పుస్తకాలను తగ్గింపు ధరలతో నవచేతన బుక్ హౌస్ ద్వారా పాఠకులకు అందించడం అభినందనీయమన్నారు. అనంతరం బుక్ హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు మాట్లాడుతూ పుస్తక ప్రదర్శన ఈ నెలాఖరు వరకు కొనసాగుతుందన్నారు. హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, తోట భిక్షపతి, నాయకులు ఎన్. అశోక్ స్టాలిన్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, మాజీ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, జిల్లా కార్యదర్శి తోట సుధాకర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎలుగటి తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# సొంతడబ్బులతో సీసీ రోడ్లు వేయించిన షాపురం రాజు

**మొయినాబాద్ మహా:** గ్రామానికి సేవా చేయడమే తన లక్ష్యమని య వనాయకుడు షాపురం రాజు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో తన సొంత డబ్బులు దాదాపు రూ. 12 లక్షలతో సీసీ రోడ్లను వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు చెప్పారు. గ్రామానికి సేవా చేయడమే తన లక్ష్యమన్నారు. అందరి సహాయ సహకారాలతో గ్రామాన్ని మరింత లభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు శ్రీనివాస్ రెడ్డి, కుండె అంజయ్య, కాంత్రెడ్డి, చిన్నయ్యగారి సత్య



నారాయణరెడ్డి, మోర మల్లేష్, కుండె యాదగిరి, శ్రీశైలం, సుధాకర్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం లబ్ధిదారు ఆనందం

### గృహప్రవేశంలో పాల్గొన్న కార్పొరేటర్

**వరంగల్ మహా;** వరంగల్ తూర్పు నియోజకవర్గం 21వ డివిజన్ ఎల్బీనగర్ లోని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గృహ ప్రవేశం చేశారు. ఎల్బీనగర్ కు చెందిన పాశికంటి రాధిక కు ఇటీవలే ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా స్థానిక కార్పొరేటర్ మహ్మద్ ఫుర్ఖాన్ సహకారంతో పనులు ప్రారంభించారు. ఆగస్టులో మొదటి బిల్లు, సెప్టెంబర్ నెలలో రెండవది, మూడవ బిల్లులు విడుదల చేశారు. మొత్తంగా ఇప్పటి వరకు రూ.4 లక్షలు పాశికంటి రాధిక బ్యాంకు అకౌంట్ లో కాంగ్రెస్ ప్రభుత్వం జమ చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం ఎల్బీనగర్ లో రాధిక ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ ఫుర్ఖాన్ హాజరయ్యి పాలు పొంగించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సొంతింటి కల సహకారం చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే కార్పొరేటర్ ఫుర్ఖాన్ సహకారంతో ఓ నిరుపేద కుటుంబానికి చెందిన మాకు సొంత ఇంటి కల సకారం అయిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ ఫుర్ఖాన్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు, పెద్దలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా 150వ వందేమాతరం ఉత్సవాలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నంలో వందేమాతర గేయానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రాధిక గారు మాట్లాడుతూ... వందేమాతర గీతం భారత స్వాతంత్రోద్యమంలో కీలక భూమిక పోషించిందని భారతీయులందరూ అ గీతాన్ని ఒక నినాదంగా ఆలపించారని గుర్తు చేశారు. వందేమాతరం అనే పదము ఒక స్లోగన్ గా భారతీయులలో ఉద్యమస్ఫూర్తిని పెంపొందించిందని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులచే వందేమాతర గీతం ఆలపింప చేశారు.




విద్యార్థులు అందరూ వందేమాతర గీతం స్ఫూర్తిగా దేశ సమైక్యతను సమగ్రతను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం అమలు అద్భుతం

## పలు పనులను పరిశీలించిన కర్ణాటక టీం

**రంగారెడ్డి జిల్లా మహా:** నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ (జాతీయ గ్రామీణ శిక్షణ అభివృద్ధి సంస్థ) లో భాగంగా, శిక్షణ నిమిత్తమై వచ్చిన కర్ణాటక రాష్ట్రానికి సంబంధించిన ప్రజా ప్రతినిధులు మరియు గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలంలోని ఎలిమినేడు, తులేకలాన్ గ్రామాలను సందర్శించడం జరిగినది. వీరు గ్రామాలలోని ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాలు నర్సరీ కమ్యూనిటీ ప్లాంటేషన్, రోడ్డు పక్కన నాటిన అవిన్యూ ప్లాంటేషన్, మహిళ శక్తి, ఉపాధి భరోసా కార్యక్రమంలో ఎస్ హెచ్ జి సభ్యులకు మంజూరై నిర్మించిన 1000 నాటు కోళ్ల పెంపకం షెడ్ పనులను, పల్లె ప్రకృతి వనం పనులను సందర్శించడం జరిగినది. అదేవిధంగా తులేకలాన్ గ్రామంలో ఉపాధి పథకంలో చేపట్టిన పండ్ల తోటల



పెంపకం నర్సరీ పల్లె ప్రకృతి వనం పనులను పరిశీలించి ప్రాముఖ్యతను గురించి తెలుసుకున్నాము. ఈ కార్యక్రమంలో డాక్టర్ జిబి కృష్ణా లోహిదాస్ ప్రోగ్రాం డైరెక్టర్ ఎన్ఐఆర్డి డాక్టర్ అనురాధ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అడిషనల్ డిఆర్డిఓ సుభాషిని, ఏపీడి చరణ్ గౌతమ్, ఈసీ శ్వేత, ప్లాంటేషన్ మేనేజర్ సంధ్య, ఎంపీడీవో వెంకటమ్మ, పంచాయతీ కార్యదర్శి రవీందర్, తులేకలాన్ పంచాయతీ కార్యదర్శి మల్లేష్, ఏపీవోబి తిరుపతా చారి, ఈసీ రవికుమార్, సాంకేతిక సహాయకులు సునంద, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వందే మాతరం గీతానికి 150 ఏళ్ళు

## జిల్లాలో ఘనంగా వేడుకలు



**ఆదిలాబాద్,మహా :** జాతీయ గేయం దేశభక్తికి ప్రతీక అని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. జాతీయ గేయం వందే మాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కలెక్టరేట్ లో శుక్రవారం ఉదయం ఘనంగా సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షా పాల్గొని అధికారులతో కలిసి వందే మాతరం గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "వందే మాతరం" భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఆత్మలాంటిదని, స్వాతంత్ర్య సమరయోధుల్లో దేశభక్తిని జ్వలితం చేసిన గీతమిదేనని పేర్కొన్నారు. దేశ చరిత్రలో వందే మాతరం గీతం ప్రాధాన్యత అపారమైందని, ప్రతి భారతీయుడి హృదయంలో దేశాభిమానాన్ని మేల్కొలిపిన శక్తి ఈ గీతమే అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించినట్టు ఆయన వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ సంస్థల్లో అధికారులు, సిబ్బంది సామూహికంగా పాల్గొని వందే మాతరం గీతాన్ని ఆలపించారని తెలిపారు.మహాకవి బంకిమ్ చంద్ర ఛటర్జీ భారతీయ సంస్కృతికి చేసిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ కీర్తించారు. ఈ గీతం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, శ్యామల దేవి, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రికవరీ చేసిన మొబైల్ ఫోన్ల అందజేత




**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ జిల్లాలో బాధితులు పోగొట్టుకున్న, చోరికి గురైన దాదాపు 18 లక్షల విలువ గల 117 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి తిరిగి వారికి అందించినట్టు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.శుక్రవారం పట్టణంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశం మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై బాధితులకు మొబైల్ ఫోన్లు అందచేసారు. జిల్లాలో ఇప్పటివరకు 1150 మొబైల్ ఫోన్లు బాధితులకు తిరిగి అందజేసినట్టు ఆయన తెలిపారు. మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. లేదా దగ్గరలోని పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలన్నారు. తస్కరించబడిన, పోగొట్టుకొన్న మొబైల్ ఫోన్లు తిరిగి రాబట్టడం కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కేవలం నెల రోజుల వ్యవధిలో 117 మొబైల్ ఫోన్లను ప్రత్యేక బృందం రికవరీ చేసిందన్నారు.మొబైల్ దుకాణాలు, రిపేరింగ్ షాపులలో యజమానుల అనుమతి లేకుండా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లు కొనరాదన్నారు. తమ ఫోన్లు తిరిగి తమకు అందచేసినందుకు బాధితులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రతి నెలకో సారి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టి బాధితులకు అందజేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి, ప్రత్యేక బృందం సభ్యులు ఆర్ఎస్ఐ పి గోపి కృష్ణ, ఎం ఎ రియాస్, మజీద్, త్రిశూల్, అన్వేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మొక్కలు స్వాధీనం



**సిర్పూర్ మహా :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కోటా గ్రామంలో పోలీసులు నిషేధిత గంజాయి మొక్కలను గుర్తించి ధ్వంసం చేశారు.పరంధోళి గ్రామపంచాయతీ పరిధిలోని రైతు గాయకవాడ్ శివాజీ తన పత్తి చేనులో 28 గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ మొక్కల విలువ సుమారు రూ.2.80 లక్షలు ఉంటుందని ఎస్సై మధుకర్ తెలిపారు.జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ , ఏఎస్పీ చిత్తరంజన్ ఆదేశాల మేరకు గంజాయి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్టు తెలిపారు. గంజాయి సాగు లేదా వినియోగం చట్టవిరుద్ధమని ఇలాంటి చర్యలు ఎవరైనా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గంజాయి నిర్మూలనలో ప్రజలు సహకరించాలన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు..

# సర్ సిల్క్ స్థలాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి- సీపీఐ



**సిర్పూర్ మహా :**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో దశాబ్దాలుగా మూతపడ్డ సర్ సిల్క్ మిల్లు స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నూతన పరిశ్రమ స్థాపించాలనే డిమాండ్ తో సీపీఐ నాయకులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.సీపీఐ సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ ముంజం ఆనంద కుమార్ మాట్లాడుతూ, మిల్లు మూసివేతతో వేలాది మంది కార్మికులు నిరుద్యోగులయ్యారన్నారు. ప్రస్తుతం ఈ స్థలాన్ని వేలం వేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రభుత్వం ముందుకు వచ్చి ఈ స్థలాన్ని కొనుగోలు చేసి కొత్త పరిశ్రమను ఏర్పాటు చేస్తే స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. అలాగే, ఈ స్థలం పిల్లల ఆట స్థలంగా, ప్రజా గ్రౌండ్ గా, ఇతర ప్రభుత్వ అవసరాలకు కూడా ఉపయోగపడుతుందని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, కార్యవర్గ సభ్యులు దుర్గం దినకర్, టికానంద్ తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్ యూ రాష్ట్ర మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ




**సిర్పూర్ , మహా :** ఖమ్మంలో జరిగే పీడీఎస్ యూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తిర్యాని మండల కమిటీ నాయకులు కోరారు. శుక్రవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలం సుంగాపూర్ లో పోస్టర్లను ఆవిష్కరించారు. డిసెంబర్ 10, 11, 12 తేదీలలో ఖమ్మంలో జరగనున్న పీడీఎస్ యూ 23వ రాష్ట్ర మహాసభలలో పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జాడి వంశీ, మండల నాయకులు జగజంపుల తరుణ్, దుర్గం లక్ష్మన్, చునర్కర్ దేవదాస్, జాడి సంతోష్, ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఏఎన్ఎన్ కథనానికి స్పందన

**ఆదిలాబాద్ మహా :** బేల మండలంలోని సొన్ ఖాస్ గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ కి తాళం అనే నిన్నటి ఏ ఎన్ ఎన్ కథనానికి స్పందన లభించింది. సూపర్ వైజర్ సుజాత, అంగన్వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతతో కలిసి కేంద్రాన్ని సందర్శించారు.ఐసిడిఎస్ సూపర్ వైజర్ సెంటర్ లో గల పలు రికార్డులను పరిశీలించారు.జిల్లా అధికారులు సదరు అంగన్వాడీ టీచర్ కి మెమో ఇచ్చారు. గత 14 సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ , హెల్పర్ పోస్టులను భర్తీ చేయక పోవడంతో ఇక్కడ ఉన్న టీచర్ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారని అంగన్వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత అన్నారు .దింతో పని భారం మూలంగా అనారోగ్యల బారిన పడుతున్నారని పేర్కొన్నారు.ఆరోగ్యం బాగా లేనందున నిన్న టీచర్ ఆసుపత్రి కి వెళ్ళిందని వివరణ ఇచ్చారు.

# హైదరాబాద్ అభివృద్ధిని బ్యాడ్ బ్రదర్స్ అడ్డుకుంటున్నారు

## కిషన్ రెడ్డి, కేటీఆర్ లపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

- మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీని అడ్డుకుంటున్నారని ఆగ్రహం
- ఫ్లైఓవర్లు, ఎలివేటెడ్ కారిడార్లకు అడ్డంకులు సృష్టిస్తున్నారు
- హైదరాబాద్ అభివృద్ధికి గతంలో పీజేఆర్ శశిధర్ రెడ్డిలు కొట్లాడి పేరు తెచ్చుకున్నారు
- పదేళ్ళ కేసీఆర్ పాలనలో అప్పులు తప్ప అభివృద్ధి జరగలేదు
- ఆదిలాబాద్, వరంగల్ ఎయిర్ పోర్టులకు అనుమతులు తెచ్చాం
- మరో రెండింటి కోసం ప్రయత్నిస్తున్నాం.. మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మహా :** ఇద్దరు బ్యాడ్ బ్రదర్స్ హైదరాబాద్ నగరాభివృద్ధిని అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం మీడియాతో రేవంత్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మెట్రో విస్తరణ రెండో దశను, మూసీ ప్రక్షాళనను, రీజనల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్ సిటీని బ్యాడ్ బ్రదర్స్ అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. 20 టీఎంసీల గోదావరి జలాలను హైదరాబాద్ కు తేవాలని ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారని, నగరంలో నిర్మించాలనుకుంటున్న ఫ్లైఓవర్లు, అండర్ పాస్ లు, ఎలివేటెడ్ క్యారిడార్లకు కూడా ఈ బ్యాడ్ బ్రదర్స్ అడ్డంకులు సృష్టిస్తున్నట్లు సీఎం ఆరోపించారు.

హైదరాబాద్ అభివృద్ధి కోసం కొట్లాడిన పీజేఆర్, మర్రి శశిధరరెడ్డిలను ఒకపుడు హైదరాబాద్ బ్రదర్స్ అని అంటే ఇపుడు నగరాభివృద్ధిని అడ్డుకుంటున్న కిషన్, కేటీఆర్ లను జనాలు బ్యాడ్ బ్రదర్స్ అని అంటున్నట్లు చెప్పారు. 30 ఏళ్ళనుండి పెండింగులో ఉన్న కంటోన్మెంట్ నుండి శామీర్ పేట, మేడ్చల్ కు ఎలివేటెడ్ కారిడార్లకు అప్రూవల్ తెచ్చిరు. 5 వేల కోట్లతో పనులు ప్రారంభించినట్లు రేవంత్ తెలిపారు. ఉత్తర తెలంగాణ మొత్తం ఈ రెండు కారిడార్లపైనే ఆధారపడినట్లు చెప్పారు. బీఆర్ఎస్ పదేళ్ళ అధికారంలో ఉన్నా కారిడార్ల కోసం ప్రయత్నించలేదని విరుచుకుపడ్డారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చిన విషయాన్ని రేవంత్ గుర్తు చేశారు. కొత్తగూడెం, రామగుండం ఎయిర్ పోర్టులకు కూడా ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. 200414 మధ్య కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడే కేంద్రంతో పాటు రాష్ట్రంలో కూడా అభివృద్ధి జరిగిందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, మెట్రో రైల్ అన్నీ కాంగ్రెస్ హయాంలో వచ్చినవే అని సీఎం గుర్తుచేశారు. 2014 తర్వాత కేంద్రంలో బీజేపీ, తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా రాష్ట్రానికి చేసింది శూన్యమని ఆరోపించారు. రాష్ట్ర విభజన సందర్భంగా 2014లో రు. 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ కు అప్పగిస్తే 2023లో కేసీఆర్ రు. 8 లక్షల కోట్ల అప్పుతో ప్రభుత్వాన్ని కాంగ్రెస్ కు అప్పగించినట్లు ఎద్దేవా చేశారు. యూపీఏ ప్రభుత్వం హైదరాబాద్ కు కేటాయించిన ఐటీఐఆర్ రద్దు చేసింది ఎవరో చెప్పాలని రేవంత్ ప్రశ్నించారు. ఐటీఐఆర్ కూడా మంజూరై ఉంటే హైదరాబాద్ ఈపాటికి ప్రపంచ స్థాయి నగరాలకు ధీటుగా అభివృద్ధి జరిగి ఉండేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో కట్టిన కాళేశ్వరం మూడేళ్ళకే కూలిపోయిందని, కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి ఫోన్ ట్యాపింగ్ కు ఉపయోగించుకున్నారని, ప్రగతిభవన్ ను నిర్మించి కేసీఆర్ తన స్వంత ఎస్టేట్ గా వాడుకున్నారని, మంచిగ ఉన్న సచివాలయాన్ని కూలగొట్టి కొత్త సచివాలయం నిర్మించింది కుమారుడిని సీఎం చేయాలని మాత్రమే అని సెటైర్లు వేశారు. కొత్త సచివాలయం వల్ల ఎవరికైనా ఉపయోగం ఉందా అని రేవంత్ సూటిగా ప్రశ్నించారు.



# గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక యాక్ట్

- 12న జరగబోయే క్యాబినెట్ సమావేశంలో గిగ్ వర్కర్ల బిల్లుకు ఆమోదం
- ఆమోదం తర్వాత బిల్లును అసెంబ్లీకి ప్రవేశపెడతాం
- మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడి

**హైదరాబాద్, మహా:** గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేకంగా ఒక యాక్ట్ తీసుకురాబోతున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. ఈనెల 12న జరగబోయే క్యాబినెట్ సమావేశంలో గిగ్ వర్కర్ల బిల్లుకు ఆమోదం పొందనుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గిగ్ వర్కర్లు కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. గిగ్ వర్కర్ల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. గిగ్ వర్కర్ల బిల్లు రాహుల్ గాంధీ ఆలోచనల్లో భాగంగా తీసుకువస్తున్నామని తెలిపారు. క్యాబినెట్ ఆమోదం తర్వాత బిల్లును అసెంబ్లీకి ప్రవేశపెడతామని, గిగ్ వర్కర్లకు కొత్త చట్టం ద్వారా భద్రత, హక్కులు, మరియు సామాజిక రక్షణ కల్పించబోతున్నాం అని చెప్పారు. కొత్త చట్టం ఎలా ఉపయోగపడుతుంది, ఎలాంటి మార్పులు లేదా చేర్పులు అవసరమో కూడా ప్రభుత్వం సమగ్రంగా పరిశీలిస్తుందని అన్నారు. గిగ్ వర్కర్ల భవిష్యత్తు భద్రపరచడంతో పాటు వారికి స్థిరమైన హక్కులు అందించేందుకు చర్యలు తీసుకుంటాం అని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.



## వందేమాతరం సామూహిక గీతాలాపన

**ఆలేరు, మహా:** మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ "వందే మాతరం" జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో తహసీల్దారు కార్యాలయం,మున్సిపల్ కార్యాలయం,ZPHS స్కూల్ లో గీతాన్ని సామూహిక గానం చేశారు ఉదయం 10.00 గంటలకు తహసీల్దార్ అంజనేయులు, డిప్యూటీ తహసీల్దారు ప్రదీప్తో పాటు కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ ఆఫీస్ సిబ్బంది, హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయురాలు మంజులతో పాటు ఉపాధ్యాయులు పొరెడ్డి రంగయ్య, NCC కమెండర్ దూడల వెంకన్న ,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు...

## రోడ్డు విస్తరణలోని వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం

**బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్**

**బెల్లంపల్లి,మహా:** బెల్లంపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన రోడ్డు విస్తరణ పనులలో బెల్లంపల్లి పట్టణంలోని పలువురు చిరు వ్యాపారులు దుకాణాదారులు తమ వ్యాపారాలను కోల్పోయి ఇబ్బందులు పడుతున్న విషయమై వ్యాపారులెవరు ఆందోళన చెందవద్దని వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా దుకాణాలు,వ్యాపారాలను నిర్వహించుకునేందుకు అనుకూలంగా ఉండే సింగరేణి కాంటా చౌరస్తాలోని పాత సింగరేణి బంకర్ ఖాళీ స్థలాన్ని అతి త్వరలోనే కేటాయించేందుకు సంబంధిత స్థలాన్ని చదును చేస్తున్నట్లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రోడ్డు విస్తరణలో కోల్పోయిన వ్యాపారులు ఎవరు ఆందోళనకు గురికావద్దని త్వరలోనే వారు వ్యాపారాలు నిర్వహించుకునేలా మున్సిపల్ శాఖ అన్ని ఏర్పాట్లను త్వరలోనే చేస్తుందని ప్రకటించారు.

## భీమలింగం బ్రిడ్జిపై హై లెవెల్ బ్రిడ్జిని

# వెంటనే నిర్మాణంచేపట్టాలి

**సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి**



**వలిగొండ, మహా :** వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో ఉన్నటువంటి భీమ లింగేశ్వర దేవాలయం కు వెళ్లడానికి అలాగే పర్యటక కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం వెంటనే తగిన నిధులు కేటాయించాలని ప్రస్తుత భీమలింగం బ్రిడ్జిపై ఐలేవను బ్రిడ్జి వెంటనే నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ వలిగొండ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు శుక్రవారం బి మలింగం ను పరిశీలించి ఆయన మాట్లాడుతూ శివలింగం వరకు వెళ్లేందుకు గ్రామస్తులు చందాలు వేసుకుని ఏర్పాటుచేసిన తాత్కాలిక రోడ్డును పరిశీలించారు ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి పునర్జీవన కార్యక్రమం పేరుతో సంగెం గ్రామానికి వచ్చి సంవత్సరం గడుస్తున్నదని నేటి వరకు భీమలింగం వద్ద ఎలాంటి పనులు చేపట్టలేకపోయారని ఆయన అన్నారు ఇటీవల జరిగిన కార్తీక పౌర్ణమి ఉత్సవాల పేరుతో గ్రామ ప్రజలు చందాలను సేకరించి శివలింగానికి వెళ్లేందుకు తాత్కాలిక రోడ్డును ఏర్పాటు చేసుకున్నారని నిత్యం అనేకమంది భక్తులు ప్రజలు భీమ లింగం మరియు శివలింగా లను చూడడానికి రాకపోకలు కొనసాగిస్తున్నారని ప్రభుత్వ వెంటనే ఇప్పటికైనా స్పందించి భీమ లింగమును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు నిదులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఈర్లపల్లి ముత్యాలు భీమనబోయిన జంగయ్య దొడ్డి బిక్షపతి వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## స్కాలర్ షిప్స్,ఫీజు రీయాంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి

**ఆలేరు, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో అంబేద్కర్ విగ్రహం ముందు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ ఎఫ్ ఐ ఆద్వర్యంలో శుక్రవారం కళ్ళకు గంతలుకట్టుకొని నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్ లో దాదాపు 8300 కోట్ల స్కాలర్ షిప్స్ ఫీజు రీయాంబర్స్ మెంట్ విడుదల చేయక రాష్ట్రవ్యాప్తంగా పేద మధ్యతరగతి విద్యార్థులను ప్రభుత్వం చదువులకు దూరం చేస్తుందని ఆరోపించారు

# ప్రతి పౌరుడిలో దేశభక్తి భావం పెంపొందాలి

**రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి**



**యాదాద్రి భువనగిరి, మహా:** ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందించేలా మహనీయులు భంకిం చంద్ర ఛటర్జీ వందేమాతరంగీతాన్ని రచించారని యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. ప్రభుత్వఉత్తర్వులమేరకువందేమాతరంసామూహిక గీతాలపన 150 వ సంవత్సర కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గీతాలాపన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు... ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందన్నారు. పాల్గొనటివంటి సమయంలో భారత దేశం ఆర్ట్స్ హాపీ అనే ఒక భావన తీసుకురావడానిలకి గీతాలు, పాటలు ఆనాటి కవులు, మహనీయులు గొప్ప గొప్ప గీతాల గురించి ప్రజల్లో వాటిని వినిపించారన్నారు. ప్రతిరోజు పాఠశాలలో వందేమాతరం గేయాన్ని ఆలపించడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ ఐక్యత భావాలు మరింత బలపడతాయని అన్నారు. దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈ.డి. శ్యామ్ సుందర్, కలెక్టరేట్ ఏవో జగన్మోహన్ ప్రసాద్, సివిల్ సప్లై అధికారి రోజారాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన ఇర్విన్ విద్యార్థులు

**ఆమనగల్లు, మహా:** మాడుగుల మండలం ఇర్విన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం పర్వతాలు తెలిపారు. శుక్రవారం మాడుగులలో టీ సెట్ టీజీహెచ్ఎంఏ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి పోటీలలో పాల్గొన్న విద్యార్థులు క్విజ్ శివ, శివకుమార్, సచికేత్, వ్యా రచనలో అంకిత్, వక్తృత్వంలో శివకుమార్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఎంపికైన వారికి ప్రశంసాపత్రాలు అందించారు.

# ధాన్యం కొనుగోలులో జాప్యం వద్దు

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**భువనగిరి ,మహా:** వాతావరణం అనుకూలిస్తున్న నేపథ్యంలో తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం భువనగిరి మండలం అనంతారం గ్రామంలో పి.ఏ.సి.ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఇప్పటివరకు ఎంత మేరకు ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు ..రైస్ మిల్లులకు తరలించడానికి లోడ్ చేయడానికి లారీలను అధికంగా పంపిస్తామని తెలిపారు. కేంద్రంలో ఈ రోజు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు. తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు.తేమశాతం వచ్చిన కుప్పలు ఎన్ని ఉన్నాయని అడిగారు.ఈరోజు తేమశాతం వచ్చిన ధాన్యం కుప్పలను ఎంత లేటు అయినా ఉండి కొనుగోలు చేయాలని కేంద్రం నిర్వాహకులకు తెలిపారు. అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మళ్లీ వాతావరణంలో మార్పులు వచ్చే లోపు ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రంలో సరిపడా టార్పాలిన్ లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు టార్పాలిన్ వాటిలో ఉంచుకోవాలన్నారు. రైతులకు మౌలిక సదుపాయాలు ఉన్నాయా అని పరిశీలించారు.





# శ్రీలీల క్రేజీ మూవీ.. రొమాంటిక్ సాంగ్ వచ్చేసింది!

కోలీవుడ్ హీరో శివ కార్తికేయన్ , శ్రీలీల హీరో, హీరోయిన్లుగా నటిస్తోన్న తాజా చిత్రం పరాశక్తి. ఈ మూవీకి సుధా కొంగర దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా థియేటర్లలో సందడి చేయనుంది. ఈ సినిమాను డాన్ పిక్చర్స్ సంస్థ అధినేత ఆకాశ్ భాస్కర్ నిర్మిస్తున్నారు. పీరియాడికల్ డ్రామాగా వస్తోన్న ఈ మూవీపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. సింగారాల సీతాకోకవే అంటూ రొమాంటిక్ లవ్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ పాటకు భాస్కర భట్ల లిరిక్స్ అందించగా.. ఎల్వీ రేవంత్, ధీ, సీ రోల్డాన్ ఆలపించారు. ఈ పాటను జీవీ ప్రకాశ్ కుమార్ కంపోజ్ చేశారు. ఈ సాంగ్ మ్యూజికల్ లవర్స్‌ను తెగ అలరిస్తోంది. ఇందులో రవిమోహన్, అధర్వ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను పొంగల్ కానుకగా జనవరి 14న థియేటర్లలో రిలీజ్ చేస్తున్నారు.



# దిగ్గజ సచిన్‌తో 'ఓజీ' దర్శకుడు.. ఏంటి విషయం?

రెండు నెలల క్రితం 'ఓజీ' సినిమాతో సక్సెస్ అందుకున్న తెలుగు దర్శకుడు సుజీత్. ఇప్పుడు సోషల్ మీడియాలో ఇంట్రెస్టింగ్ ఫొటోలు పోస్ట్ చేశాడు. ఏకంగా దిగ్గజ సచిన్‌తో తాను పనిచేసినట్లు చెప్పుకొచ్చాడు. అలా అన్నీ కలిసొచ్చాయని రాసుకొచ్చాడు. ఇంతకీ ఏంటి విషయం? రన్ రాజా రన్, సాహో, ఓజీ సినిమాలతో టాలీవుడ్ స్టార్ దర్శకుల్లో ఒకడిగా మారిపోయాడు. ప్రస్తుతం నానితో ఓ డార్క్ కామెడీ యాక్షన్ ఎంటర్‌టైనర్ తీస్తున్నాడు. చాన్నాళ్ల క్రితమే ప్రకటించారు గానీ కొన్నిరోజుల క్రితమే అధికారికంగా పూజా కార్యక్రమంతో లాంచ్ చేశారు. ప్రస్తుతం నాని 'ప్యారడైజ్' చేస్తున్నాడు. ఇది పూర్తయిన తర్వాత సుజీత్ దర్శకత్వంలో నటిస్తాడు. మరి అంతలోపు ఖాళీగా ఉండటం ఎందుకు అనుకున్నాడేమో గానీ సుజీత్.. కమర్షియల్ యాడ్ షూట్ తీశాడు. ఓ పెయింటింగ్ సంస్థకు సంబంధించిన యాడ్ ఇది కాగా.. ఇందులో దిగ్గజ సచిన్ టెండూల్కర్ యాక్ట్ చేశారు. గతవారం విదేశాల్లో దీన్ని చిత్రీకరించారు. ఆ షూటింగ్ జ్ఞాపకాలని సుజీత్ ఇప్పుడు సోషల్ మీడియాలో పోస్ట్ చేసి తన ఆనందాన్ని పంచుకున్నాడు.



# మైఖేల్ డేట్ ఫిక్స్

పాప్ మ్యూజిక్ ఐకాన్ మైఖేల్ జాక్సన్ జీవితం ఆధారంగా రూపొందుతున్న హాలీవుడ్ చిత్రం 'మైఖేల్'. ఈ బయోపిక్‌లో మైఖేల్ జాక్సన్ సోదరుడు జెర్మైన్ జాక్సన్ తనయుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్ చేస్తున్నారు. జాఫర్‌కి ఇది తొలి ఫీచర్ ఫిల్మ్ కావడం విశేషం.

నియా లాంగ్, లారా హారికర్, జూలియానో క్రూ వాల్డి, కోల్మన్ డొమింగో ఇతర ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. ఈ బయోగ్రాఫికల్ మ్యూజికల్ డ్రామాని ఆంటోయిన్ పుక్వా దర్శకత్వంలో గ్రాహం కింగ్, జాన్ బ్రాంకా, జాన్ మెక్‌క్లైన్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ ట్రైలర్, కొత్తపోస్టర్‌ను రిలీజ్ చేసి, ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్ 24న రిలీజ్ చేయనున్నట్లుగా ప్రకటించారు మేకర్స్.

# బిడ్డకు జన్మనిచ్చిన కత్రినా కైఫ్.. తప్పిన జ్యోతిషం

బాలీవుడ్ జంట విక్కీ కౌశల్, కత్రినా కైఫ్ తల్లిదండ్రులు అయ్యారు. తమకు మొదటి సంతానంగా మగబిడ్డ జన్మించినట్లు సోషల్‌మీడియాలో ప్రకటించారు. అభిమానులతో ఈ వార్తను పంచుకోవడం తమకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తల్లిదండ్రులుగా కొత్త చాప్టర్‌లోకి అడుగుపెట్టిన ఈ జోడీ ఇలా పేర్కొంది. "మా జీవితంలో ఆనందం రెట్టింపు అయింది. అపారమైన ప్రేమ, కృతజ్ఞతతో మేము మా మగబిడ్డను స్వాగతిస్తున్నాము." అంటూ ఒక పోస్ట్ చేశారు. నవంబర్ 7న ఆసుపత్రిలో కత్రినా మొదటి బిడ్డకు జన్మనిచ్చింది. తల్లితో పాటు బాబు ఇద్దరూ క్షేమంగా ఉన్నారు.

కత్రినా కైఫ్ ప్రెగ్నెంట్ అని ప్రకటించిన తర్వాత ఈ జంటకు పుట్టబోయే బిడ్డ గురించి ప్రముఖ జ్యోతిష్యుడు అనిరుధ్ కుమార్ మిశ్రా జోస్యం చెప్పారు. కత్రినా విక్కీ కౌశల్‌కు మొదటి బిడ్డగా కూతురు పుడుతుందని ఆయన పేర్కొన్నారు. ఆ సమయంలో ఈ వార్త బాగా వైరల్ అయింది. ఇప్పుడు వారికి మగబిడ్డ జన్మించడంతో అనిరుధ్ మిశ్రాను నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు.

కొన్నాళ్ల పాటు డేటింగ్ చేసిన కత్రినా కైఫ్, విక్కీ కౌశల్.. 2021 డిసెంబర్ 9న పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకున్నారు. వయసులో కత్రినా కంటే విక్కీ చిన్నవాడు. పెళ్లయిన నాలుగేళ్ల తర్వాత ఈ జంట తల్లిదండ్రులుగా ప్రమోషన్ అందుకున్నారు. సినిమాల విషయానికొస్తే.. 'ఛావా'తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న విక్కీ.. ప్రస్తుతం లవ్ అండ్ వార్' అనే చిత్రంలో నటిస్తున్నాడు. కత్రినా కైఫ్ చివరిసారిగా 2024లో విజయ్ సేతుపతితో కలిసి 'మేరి క్రిస్మస్' చిత్రంలో నటించింది.








# క్లైమాక్స్ షూటింగ్‌లో ఉన్నాం

## మహేశ్ సినిమాపై రాజమౌళి క్రేజీ అప్‌డేట్

### ఈ వారమంతా అప్ డేట్సే

మహేశ్‌బాబు, ఎస్.ఎస్.రాజమౌళిల సినిమా #SSMB29 నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తున్న పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ లుక్‌ను తాజాగా విడుదల చేశారు. అదిరిపోయే రేంజ్‌లో ఉన్న ఈ పోస్టర్‌ను చూస్తుంటే ఆయన మరోసారి ఈ మూవీలో సరికొత్తగా కనిపించనున్నట్లు తెలుస్తోంది.

**కుంభ పాత్ర గురించి రాజమౌళి కామెంట్**

#SSMB29 సినిమాలో కుంభ పాత్రలో పృథ్వీరాజ్ కనిపించన్నున్నారని చిత్ర యూనిట్ ప్రకటించింది. ఒక వీల్‌చైర్‌లో కూర్చొని రోబో సాయంతో ఒక భారీ ఫైట్ సీన్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రముఖ శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్‌ను ప్రేరణగా తీసుకుని ఈ పాత్రను డిజైన్ చేశారా అనిపించేలా ఉంది. పృథ్వీరాజ్ పాత్ర గురించి రాజమౌళి ఇలా చెప్పారు. 'పృథ్వీతో మొదటి షాట్ చిత్రీకరించిన తర్వాత, నేను అతని దగ్గరకు వెళ్లి, మీరు నాకు తెలిసిన అత్యుత్తమ నటులలో ఒకరు అని చెప్పాను. ఈ దుష్ట, క్రూరమైన, శక్తివంతమైన విరోధి కుంభకు ప్రాణం పోయడం సృజనాత్మకంగా చాలా సంతృప్తికరంగా ఉంది. పృథ్వీకి ధన్యవాదాలు.' అంటూ ఆయన ఒక పోస్ట్ చేశారు. #GlobeTrotter హ్యాష్‌ట్యాగ్‌తో ఈ మూవీని ప్రపంచవ్యాప్తంగా రాజమౌళి తీసుకెళ్తున్నారు. నవంబర్ 15న ఒక భారీ ఈవెంట్‌తో #SSMB29 సినిమా టైటిల్‌తో పాటు మహేష్ బాబు ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయనున్నారు. ఈ క్రమంలోనే సుమారు 2 నిమిషాలకు పైగా ఉండే ఒక వీడియోను కూడా అభిమానులతో పంచుకోనున్నారు. ఈ కార్యక్రమాన్ని లైవ్‌లో జియోహాట్ స్టార్‌లో చూడొచ్చు. ఈ వేడుక కోసం ఇప్పటికే ప్రియాంకచోప్రా హైదరాబాద్ చేరుకున్నారు.

# ప్రేమ అంటే సంకెళ్లు కావు.. గాయమైన మనసును..

ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాలో నటనకు రష్మిక మందన్నాకు జాతీయ అవార్డు రావాల్సిందే! నిన్నటివరకు ఇది అల్లు అరవింద్ మాట.. కానీ, ఈ సినిమా చూశాక చాలామందిదీ ఇదే మాట! రష్మికకు అవార్డు ఇచ్చి తీరాల్సిందే.. అంత అద్భుతంగా నటించింది అని కొనియాడుతున్నారు. రష్మిక మందన్నా, దీక్షిత్ శెట్టి ప్రధాన పాత్రలో నటించిన మూవీ ది గర్ల్‌ఫ్రెండ్.

**మీ అందరికీ నా ప్రేమలేఖ**

రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ మూవీ నేడు (నవంబర్ 7న) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా రష్మిక సోషల్ మీడియా వేదికగా ఓ లవ్ లెటర్ రాసింది. అమ్మాయిలందరికీ దాన్ని అంకితమిచ్చింది. అందులో ఏముందంటే.. స్త్రీగా ఎదుగుతున్న అమ్మాయిలందరికీ నా ప్రేమలేఖ.. 'నీకేం తెలుసు?' అన్న ప్రశ్న ఎదుర్కొనే ప్రతి అమ్మాయి 'తనకేం కావాలో బాగా తెలుసు' అనే స్థాయికి చేరుకుంటుంది. ఈ జర్నీ చిన్నదేమీ కాదు.

**ప్రేమ అంటే బంధీ అవడం కాదు**

నువ్వు ఎంతోదూరం వచ్చావ్.. ఇప్పటికైనా నిన్ను నువ్వు ప్రేమించు, నిన్ను చూసి నువ్వు గర్వపడు. ఇలాంటి అమ్మాయిలకు అండగా నిలబడిన అబ్బాయిలు.. మీ ప్రేమ వల్లే తాను ఇంత ధైర్యంగా నిలబడగలిగింది. ప్రేమలో ఎవరూ మాట్లాడని విషయాల గురించి ఈ సినిమా చర్చిస్తుంది. ప్రేమ అంటే హద్దులు గీసుకుని బంధీ అవడం కాదు, స్వేచ్ఛగా జీవించడం.. ఎన్ని గాయాలైనా సరే.. మనసును తేలిక చేసుకుని ధైర్యంగా ముందుకు సాగడం.

**మిమ్మల్ని మీరు ప్రేమించండి**

నా ప్రాణం పెట్టి ఈ సినిమా చేశాను. ఈ సినిమా మీ మనసును తాకుతుందని, మీ బలాన్ని మీకు గుర్తు చేస్తుందని ఆశిస్తున్నాను. మిమ్మల్ని మీరు ప్రేమిస్తారని అనుకుంటున్నాను. అదే గనక నిజమైతే నా ఆశయం నెరవేరినట్లే! నిశ్శబ్ధాన్ని చీల్చుకుని ధృడ సంకల్పంతో ముందడుగు వేసేవారికి.. వారిని వెన్నుతట్టి ప్రోత్సహించే వారికోసమే నా ఈ ప్రేమలేఖ అని ట్వీట్ చేసింది. ఈ లవ్ లెటర్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com